జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 09 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 155 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 23:09:45 వరకు నక్షత్రంశతభిష - 20:46:16 వరకు కరణంవణిజ - 10:55:14 వరకు, విష్టి - 23:09:45 వరకు పక్షంకృష్ణ యోగంశోభన - 23:22:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తమిళనాడు సీఎం విజయ్‌కు బిగ్ షాక్!

**ఎంపీలు డీలిమిటేషన్ మీటింగ్ బహిష్కరణ**

**సమావేశానికి 37 మంది ఎంపీలు దూరం**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ, దానివల్ల తమిళనాడుపై పడే ప్రభావంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రాష్ట్రానికి చెందిన ఎంపీలందరితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశాన్ని మెజారిటీ ఎంపీలు బహిష్కరించి సీఎం

మిగతా 2లో..

## నీట్ పేపర్ లీక్ చేసింది ఎన్‌టీఏ నిపుణులే!

**సీబీఐ ఛార్జ్ షీట్‌లో దిగ్భ్రాంతికర విషయాలు!**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): నీట్-యూజీ పేపర్ లీక్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్ కీలక విషయాలు చెబుతోంది. పరీక్షా వ్యవస్థ భద్రతపై తీవ్రమైన అనుమానాలు రేకెత్తిసోతంది. ఈ పేపర్ లీక్ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా కాకుండా, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో పనిచేస్తున్న సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్స్ ద్వారా

మిగతా 2లో..



# అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

## అరుణాచల్ మ్యాప్‌ను విడుదల చేసిన భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి.

మిగతా 12 లో..



## సాగునీటి నిర్వహణ ఇకపై

# డిజిటలైజేషన్!!

నిర్వహణలో సమర్థత పెంచేలా

## డిజిటల్ విధానం

ఒకే వేదికపైకి ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ

వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా!

కీలక నిర్ణయం దిశగా నీటిపారుదలశాఖ అడుగులు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): సాగునీటి రంగాన్ని పూర్తిగా డేటా, సాంకేతిక ఆధారిత వ్యవస్థగా మార్చి జలవనరుల నిర్వహణ మరింత సులభం చేసేందుకు నీటిపారుదలశాఖ సన్నద్ధమవుతోంది. వరదల నుంచి కరవు వరకు చెరువులు మొదలు భారీ ఎత్తిపోతల పథకాల వరకు నీటినిర్వహణలో సమర్థత పెంచేలా డిజిటల్ విధానం రూపొందించనుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డబ్ల్యూ-అమృతం పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రతిపాదనలను

మిగతా 2 లో..



## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

- సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు
- రైతులు ఆరుతడి పంటలనే వేయాలి
- సాగునీటి సలహామండలిలో కోమటిరెడ్డి

నల్గొండఆగస్టు8 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో..



## 2028 నాటికి ఎయిర్ ట్యాక్సీలు

**కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు**

**విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**



బెంగళూరు,ఆగస్టు8 (ప్రజాజ్యోతి): 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని, ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు వచ్చే ఏడాది వేగవంతం కానున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బెంగళూరులో సర్లా ఏవియేషన్ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.ఎలక్ట్రిక్ వర్టికల్

మిగతా 12 లో..

## రష్యాపై ఆంక్షల బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం

**86-11 ఓట్ల భారీ మెజారిటీతో బిల్లుకు ఆమోదం**

**భారత్, చైనాలపై 100% సుంకాలు వేసే ఛాన్స్!**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లు చేస్తున్న దేశాలపై అమెరికా మరింత ఒత్తిడి పెంచేందుకు సిద్ధమవుతోంది. రష్యా ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న దేశాలపై భారీగా దిగుమతి సుంకాలు విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే కీలక బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం తెలిపింది. భారత్, చైనా సహా రష్యా నుంచి భారీగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు

## నేడు, రేపు హైదరాబాద్ బోనాలు

**పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**




హైదరాబాద్, ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి,

మిగతా 12 లో..

# హైడ్రాకు హైకోర్టు షాక్

## రంగనాథ్‌కు, అధికారులకు ధిక్కరణ నోటీసులు

## ఉత్తర్వులను అమలు చేయలేదని ఆగ్రహం



హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణల కోరల నుంచి రక్షించేందుకు, చెరువుల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వ్యవస్థ హైడ్రా. రంగంలోకి దిగిన కొద్ది రోజుల్లోనే భారీ నిర్మాణాలను కూల్చివేస్తూ సంచలనం సృష్టించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఇప్పుడు మరోసారి కోర్టు నుంచి గట్టి సెగ తగిలింది. హైదరాబాద్‌లో సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌ను ఆక్రమించి ఒవైసీ చెందిన విద్యాసంస్థలు శాశ్వత భవనాలను నిర్మించాయన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆక్రమణల వల్ల వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయన, చెరువు ఉనికి

మిగతా 2 లో..

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా!?

**కాంగ్రెస్ అణచివేతకు ఇదే నిదర్శనం**

**సరూర్‌నగర్ ఘటనపై మండిపడ్డ రాంచంద్రరావు**

హైదరాబాద్, ఆగస్ట్8(ప్రజాజ్యోతి): సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు

మిగతా 2 లో..

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు



## వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు

## సరూర్‌నగర్ స్టేడియంలో తోపులాట

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున


మిగతా 2 లో..

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష?

**సరూర్‌నగర్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే**

**రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి

మిగతా 2 లో..

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

**తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు**

**నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది**

**నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ కేటీఆర్**




హైదరాబాద్,ఆగస్టు8 (ప్రజాజ్యోతి): క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని

మిగతా 12 లో..

# సంపాదకీయం

## బొద్దింకల వేటలో రాహుల్!

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు. ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్ధం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘూవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది మున్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# సాగునీటి నిర్వహణ ఇకపై డిజిటలైజేషన్!!

మొదటిపేజీ తరువాయి..

ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సాగునీటి నిర్వహణను పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో "డబ్ల్యూ-అమృతం" పథకంపై రాష్ట్ర నీటిపారుదలశాఖ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. డిజిటల్ విధానం ద్వారా వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా వేయడం మొదలు ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ వంటివి ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. కేవలం నీటి వివరాల సేకరణకే పరిమితం కాకుండా, ఆ సమాచారం ఆధారంగా సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ, కరువు నిర్వహణలో శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.35 కోట్లతో అభివృద్ధి చేసిన ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్, గోదావరి బేసిన్ డిజిటల్ ట్విన్ సిస్టమ్‌ను ఇందులో ఉపయోగించనున్నారు. వీటన్నింటినీ సమన్వయం చేస్తూ 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.తక్కువ సమయంలో వచ్చే వరదలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసే 'ఎర్లీ వార్నింగ్' సిస్టమ్‌ను డబ్ల్యూ-అమృతం పథకం కింద మరింత బలోపేతం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,077 ఆటోమేటిక్ రెయిన్ గేజ్ స్టేషన్ల సమాచారాన్ని ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్‌తో అనుసంధానిస్తారు. నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ద్వారా రియల్ టైమ్ డేటా అందుబాటులోకి రానుంది. డ్యామ్ సేఫ్టీ చట్టానికి అనుగుణంగా ప్రాజెక్టులకు ప్రత్యేక వరద హెచ్చరిక ప్రోటోకాల్స్ రూపొందిస్తారు. లైడార్ సర్వేలు చేసి, హై రెజల్యూషన్ డిజిటల్ ఎలివేషన్ మోడల్స్, వరద ముంపు మ్యాపింగ్, ఫ్లడ్ ఫ్లెయిన్ జోనింగ్ వంటి ఆధునిక వ్యవస్థలను కూడా అభివృద్ధి చేయనున్నారు.ర్ట్రంలో కోటి 25 లక్షల ఎకరాల సాగుభూమిలో దాదాపు 75 లక్షల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉంది. భారీ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు గోదావరి బేసిన్‌లో విజయవంతమైన డిజిటల్ ట్విన్ టెక్నాలజీని, కృష్ణా బేసిన్‌తో విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రతిపాదన. రాష్ట్రంలోని 44 వేల చిన్ననీటి వనరులు, చెరువుల నిర్వహణను కూడా డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్నారు. మరోవైపు ప్రధాన జలాశయాల్లో పూడిక కారణంగా కోల్పోయిన నిల్వ సామర్థ్యాన్ని గుర్తించేందుకు బాథిమెట్రిక్ సర్వే ద్వారా కెపాసిటీ కర్వ్‌లను సిద్ధం చేస్తారు. కాల్వల ద్వారా సాగునీటి పంపిణీని ఆధునిక సాంకేతికతతో నిర్వహించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు.

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిసితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.
కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు, ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# హైడ్రాకు హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదంలో పడిందని పిటిషర్ కోర్టును ఆశ్రయించారు. శాటిలైట్ మ్యాప్‌లు, రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇవి అక్రమ కట్టడాలేనని ఆధారాలు ఉన్నప్పటికీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పిటిషనర్ వాదించారు. గతంలోనే ఈ అంశంపై విచారణ జరిపి తెలంగాణ హైకోర్టు, సల్కం చెరువు పరిధిలోని ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖలను ఆదేశించింది. అయితే నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి డెమోలిషన్ చర్యలు తీసుకోకపోవడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. న్యాయస్థానం ఉత్తర్వులను బేఖాతరు చేయడం చేయడం లేదా అమలు చేయటంలో జాప్యం చేయడాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించిన ధర్మాసనం, కేవలం రంగనాథ్‌కే కాకుండా పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌తోపాటు నీటిపారుదల, రెవెన్యూ, విద్యాశాఖల ఉన్నతాధికారులకు కూడా నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఈ కేసును అత్యంత కీలకంగా పరిగణిస్తోంది. ఈ వ్యవహారంలో బాధ్యులైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ వివరణను కౌంటర్ అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఈ నెల 11వ తేదీకి వాయిదా పడింది. అధికారుల వివరణ సంతృప్తికరంగా లేకపోతే, కోర్టు ధిక్కరణ చట్టం -1971 ప్రకారం వారిపై సివిల్ లేదా క్రిమినల్ చర్యలు తీసుకునే అవగాహన ఉంటుంది. హైడ్రా ఏర్పాటు తర్వాత నగరంలో ఎందరో సామాన్యుల ఇళ్లను, చిన్న తరహా వ్యాపార సముదాయాలను కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే, రాజకీయ పలుకుబడి ఉన్న సంస్థలు లేదా విద్యా సంస్థలు విషయంలో ప్రభుత్వం డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తోందని విమర్శలు విపక్షాల నుంచి వస్తున్నాయి. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని నిరూపించాల్సిన బాధ్యత ఇప్పుడు అధికారులపై ఉంది.

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..

4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట



చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా!?

మొదటిపేజీ తరువాయి..

లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష?

మొదటిపేజీ తరువాయి..

ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు.
రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

## రష్యాపై ఆంక్షల బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

విధించేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తోంది. లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026 బిల్లుగా పేరు మార్చింది. ఈ బిల్లుకు సెనేట్‌లో 86 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా, 11 మంది వ్యతిరేకించారు. ద్వైపాక్షిక మద్దతుతో బిల్లు భారీ మెజారిటీ సాధించింది. రష్యా నుంచి చమురు, సహజ వాయువును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాలపై కొత్త టారిఫ్ అధికారాలను వినియోగించే అవకాశం ఈ చట్టంలో ఉంది. ప్రస్తుతం ఆ జాబితాలో చైనా, భారత్, అజర్‌బైజాన్, హంగేరీ, స్లొవేకియా ఉన్నాయి. ఈ దేశాల నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఈ బిల్లు అదనపు అధికారాన్ని కల్పిస్తుంది. అంటే రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే, ఆ దేశాలపై అమెరికా వాణిజ్య పరంగా ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సెనేట్ ఆమోదంతో బిల్లు తదుపరి దశకు చేరుకుంది. అమెరికా ప్రతినిధుల సభ ఆగస్టు 31న తిరిగి సమావేశమైన తర్వాత ఈ బిల్లుపై చర్చించి ఓటింగ్ నిర్వహించనుంది. అక్కడ కూడా ఆమోదం లభించి, అధ్యక్షుడి సంతకం చేస్తేనే ఇది చట్టంగా మారుతుంది. కొత్త చట్టం అమల్లోకి వస్తే రష్యా చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అధ్యక్షుడికి గణనీయమైన టారిఫ్ అధికారాలు లభిస్తాయి. రష్యా ఇంధన రంగానికి కొనుగోళ్ల ద్వారా మద్దతు ఇస్తున్న దేశాలపై ఆర్థిక ఒత్తిడి పెంచడమే దీని ప్రధాన ఉద్దేశం. అయితే ఈ నిబంధనలపై అమెరికాలోనే కొంతమంది డెమొక్రాట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ట్రంప్ తన వాణిజ్య విధానంలో సుంకాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారని, ఇప్పుడు మరింత విస్తృతమైన టారిఫ్ అధికారాలను ఆయన చేతుల్లో పెట్టడం ప్రమాదకరమని వారు హెచ్చరిస్తున్నారు.



## తమిళనాడు సీఎం విజయ్‌కు బిగ్ షాక్!

మొదటిపేజీ తరువాయి..

విజయ్‌కు షాకిచ్చారు. తమిళనాడు రాష్ట్రం నుంచి మొత్తం 57 మంది ఎంపీలు ఉండగా (లోక్‌సభ ఎంపీలు 39 మంది, రాజ్యసభ సభ్యులు 18 మంది), సీఎం విజయ్ నిర్వహించిన ఈ కీలక సమావేశానికి కేవలం 20 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 37 మంది ఎంపీలు సమావేశానికి గైర్హాజరు కావడం తమిళనాడు రాజకీయాల్లో సీఎం విజయ్‌కు పెద్ద షాక్‌గా భావిస్తున్నారు. సీఎం విజయ్ శనివారం (ఆగస్టు 8న) నిర్వహించిన ఈ సమావేశానికి హాజరైన వారిలో ప్రధానంగా కాంగ్రెస్, దాని భాగస్వామ్య పక్షాలకు చెందిన ఎంపీలే ఉన్నారు. ఇందులో కాంగ్రెస్‌కు చెందిన 12 మంది, విసికె నుంచి ఇద్దరు, సిపిఐ నుంచి ఇద్దరు, సిపిఎం నుంచి ఇద్దరు, ఎండిఎంకె నుంచి ఒకరు, ఐయుఎంఎల్ నుంచి ఒక ఎంపీ ఉన్నారు. తమ ఎంపీలు ఈ సమావేశాన్ని బహిష్కరిస్తారని డీఎంకే ఇదివరకే ఇప్పటికే స్పష్టం చేసింది. ఏఎన్ఐ నివేదిక ప్రకారం, తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. సాయికుమార్ ఆగస్టు 6, 7 తేదీలలో ఎంపీలకు విడివిడిగా ఆహ్వానాలు పంపడం తెలిసిందే. ఈ సమావేశానికి డీఎంకేకు చెందిన 30 మంది ఎంపీలతో పాటు అన్నాడీఎంకే నుంచి నలుగురు, పిఎంకె నుంచి ఒకరు, ఎంఎన్ఎం నుంచి ఒకరు, డీఎండీకే నుంచి ఒక ఎంపీ డీలిమిటేషన్‌పై సీఎం విజయ్ నిర్వహించిన ఈ కీలక సమావేశానికి హాజరుకాలేదు. సమావేశానికి దూరంగా ఉన్న ఎంపీలు కొందరు ఈ అంశంపై స్పందించారు. కావేరీ జలాల వివాదం వంటి కీలక సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే సీఎం జోసెఫ్ విజయ్ ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కావేరీ నదీ జలాల పంపిణీకి సంబంధించి కర్ణాటక, తమిళనాడుల మధ్య దశాబ్దాలుగా వివాదం కొనసాగడం తెలిసిందే. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకేదాటు ప్రాజెక్టు నిర్మించాలని భావిస్తుండగా, తమిళనాడు ప్రభుత్వం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరగాలని సీఎం విజయ్ ఇదివరకే ప్రతిపాదించారు. సీఎం విజయ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి తమ పార్టీ ఎంపీలు హాజరుకాబోరని డీఎంకే వర్గాలు ముందే తెలిపాయి. మేకేదాటు ప్రాజెక్టు వివాదంపై ప్రభుత్వం ఆల్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన తరువాతే తాము ఈ చర్చల్లో పాల్గొంటామన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నాయి. మరో డీఎంకే ఎంపీ మాట్లాడుతూ.. 'నేరుగా ఎంపీలను మాత్రమే ఆహ్వానించడం పెద్ద తప్పిదం. రాష్ట్ర ప్రభుత్వం మొదట పార్టీల అగ్ర నాయకత్వాన్ని చర్చకు పిలవాల్సి ఉంది. ఎంపీల పని పార్టీ వైఖరికి కట్టుబడి ఉండడమే. కనుక డీలిమిటేషన్‌పై సమావేశం ఇలా జరగడం మాకు అనవసరం" అని వ్యాఖ్యానించారు.

## నీట్ పేపర్ లీక్ చేసింది ఎన్‌టీఏ నిపుణులే!

మొదటిపేజీ తరువాయి..

జరిగిందని దర్యాప్తులో వెల్లడైంది. మరోవైపు ఝార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీసు కమిషన్ సహా ఇతర నియామక పరీక్షల పేపర్ లీకేజీల వ్యవహారంపై యువత ఆందోళన నేపథ్యంలో సోరెన్ సర్కార్ దిగివచ్చింది. రెండు వారాలుగా రాంచీలో ఆందోళనలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, ఉద్యోగార్థులతో శనివారం ప్రభుత్వం చర్చలు జరిపింది. అయితే, తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని అభ్యర్థులు స్పష్టం చేశారు. దీంతో చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఇదిలా ఉండగా, అభ్యర్థుల డిమాండ్లు సమంజసమైనవని, వీటిని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర మంత్రి సంజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. విద్యార్థి విభాగమైన 'ఝార్ఖండ్ ఛాత్ర మోర్చా',, ప్రభుత్వ కమిటీ ముందు తమ ప్రధాన డిమాండ్లను ఉంచింది. వాటిలో, 14వ ఝార్ఖండ్ ్రాజ సివిల్ సర్వీసెస్ పరీక్షతోపాటు పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టిన అన్ని ఉద్యోగ నియామక పరీక్షలను రద్దు చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ లేదా ఇతర రాష్ట్రాలకు చెందిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరగాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ఝార్ఖండ్‌లో పేపర్ లీకేజీలపై 15వ రోజులుగా అభ్యర్థులు చేస్తున్న శాంతియుత నిరసనలు శనివారానికి తీవ్ర రూపం దాల్చాయి. రాంచీలోని హేమంత్ సోరెన్ నివాసం ముట్టడికి యత్నించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సభ్యులకు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో 10 మంది ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే, నియామక పరీక్షలలో జరిగిన అవకతవకలకు నిరసనగా ఆగస్టు 11న రాష్ట్ర అసెంబ్లీ వరకు మార్చ్ నిర్వహించాలని ఆ సంస్థ పిలుపునిచ్చింది.

**CHANGE OF NAME**

Notice is hereby given to the general public that I, **MOUJE RAJ KUMAR, S/o MOIJE RAMDAS,** and **MOIJE SAVITHA** (Mother), aged 20 years, Date of Birth 12/04/2006, Qualification: SSC, Occupation: Self Employed, Resident of H.No. 3-198, Kamta (V), Jainad Mandal, Adilabad District, Telangana – 504309. I have changed/corrected my name from **MOUJE RAJ KUMAR to MOUJE KIRAN, S/o MOUJE RAMDAS (Late), MOUJE SAVITHA** (Mother), for the purpose of correcting the wrong entries in my Aadhaar Card and Educational Records, which occurred due to parental mistake.

# నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**- అడవిని ఆరాధించే ఆదివాసులు**

**- నాగరికతకు దూరంగా కాదు... ప్రకృతికి దగ్గరగా ఉన్న మనుషులు**

ప్రపంచ చరిత్రలో ఒక ఆసక్తికరమైన విరోధాభాసం కనిపిస్తుంది. ప్రకృతిని అత్యంత ఎక్కువగా పరిరక్షించిన సమాజాలనే "వెనుకబడినవారు"గా పిలిచాం; ప్రకృతిని అత్యంత ఎక్కువగా వినియోగించిన సమాజాలనే "అభివృద్ధి చెందినవారు"గా కీర్తించాం. ఈ విరోధాభాసాన్ని అర్థం చేసుకోకుండా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం యొక్క అసలు సారాన్ని అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. ఒక రోజు భూమిపై చివరి చెట్టు నరికివేయబడితే, చివరి నది విషపూరితమైతే, చివరి పక్షి గానం మూగబోతే, చివరి వర్షపు చినుకు నేలను తాకకుండా పోతే, అప్పుడు మానవజాతి ఒక సత్యాన్ని గ్రహిస్తుంది.

"ప్రకృతిని కోల్పోయిన అభివృద్ధి, భవిష్యత్తును కోల్పోయినట్లేనని!" ఆ సత్యాన్ని ప్రపంచం ఇంకా నేర్చుకుంటుండగా, వేల సంవత్సరాల క్రితమే తెలుసుకున్న ఒక సమాజం ఉంది. వారు ఆదివాసులు.

ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటాం. సాధారణంగా ఈ దినోత్సవాన్ని ఆదివాసుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి అవకాశాల గురించి చర్చించే సందర్భంగా చూస్తాం. అయితే 21వ శతాబ్దంలో ఈ దినోత్సవానికి మరొక విశాలమైన అర్థం ఏర్పడింది. వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య సంక్షోభం, నీటి కొరత, అడవుల విధ్వంసం వంటి ప్రపంచ సవాళ్ల మధ్య ఆదివాసుల జీవన తత్వం ఒక ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.

ఆదివాసులకు అడవి కేవలం భౌగోళిక ప్రాంతం కాదు. అది వారి జీవన వ్యవస్థ. వారి ఆర్థిక వ్యవస్థ. వారి సామాజిక వ్యవస్థ. వారి సాంస్కృతిక వ్యవస్థ. వారి ఆధ్యాత్మిక ప్రపంచం. ఆధునిక సమాజంలో భూమి ఒక ఆస్తి అయితే, ఆదివాసి దృష్టిలో భూమి ఒక బాధ్యత. ఆధునిక అభివృద్ధి నమూనాలో ప్రకృతి ఒక వనరు అయితే, ఆదివాసి దృష్టిలో ప్రకృతి ఒక సంబంధం.

నగరాల్లో మనిషి గడియారాన్ని చూసి జీవిస్తాడు. ఆదివాసి ఋతువులను చూసి జీవిస్తాడు. మనం క్యాలెండర్‌ను అనుసరిస్తాం. వారు ప్రకృతిని అనుసరిస్తారు. మనకు సమయం యంత్రం చెబుతుంది; వారికి సమయం చెట్టు పువ్వు చెబుతుంది. మనం వాతావరణ నివేదికలు చూస్తాం; వారు గాలి వాసనను చదువుతారు. మనకు ప్రకృతి ఒక అధ్యయన విషయం; వారికి ప్రకృతి ఒక జీవిత అనుభవం.

ప్రకృతిని జయించాలనుకున్న నాగరికత

పరిశ్రమీకరణ తర్వాత ప్రపంచ అభివృద్ధి నమూనా ప్రకృతిని ఉత్పత్తి సాధనంగా చూడడం ప్రారంభించింది. అడవులు కలప నిల్వలుగా మారాయి. నదులు నీటి నిల్వలుగా మారాయి. కొండలు ఖనిజ సంపదగా మారాయి. భూమి రియల్ ఎస్టేట్‌గా మారింది. ప్రకృతి యొక్క అంతర్గత విలువ కంటే మార్కెట్ విలువకు ప్రాధాన్యం పెరిగింది.

ఈ దృక్పథం ఆర్థిక వృద్ధిని తీసుకువచ్చింది. కానీ అదే సమయంలో పర్యావరణ సంక్షోభాలను కూడా సృష్టించింది. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, అసాధారణ ఉష్ణోగ్రతలు, నీటి కొరత, జీవ వైవిధ్య క్షీణత వంటి సమస్యలు ప్రకృతిని కేవలం వనరుగా చూసిన అభివృద్ధి నమూనా యొక్క పరిమితులను బయటపెడుతున్నాయి.

ఇదే సమయంలో ఆదివాసులు ప్రకృతిని వినియోగించుకున్నప్పటికీ దోపిడీ చేయలేదు. అవసరమైన మేరకు మాత్రమే తీసుకున్నారు. భవిష్యత్ తరాల హక్కులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. నేడు ప్రపంచం "సుస్థిర అభివృద్ధి"గా నిర్వచిస్తున్న అనేక సూత్రాలు ఆదివాసుల జీవన విధానంలో శతాబ్దాలుగా కనిపిస్తున్నాయి.

నేడు ప్రపంచం "సస్టైనబుల్ డెవలప్‌మెంట్" గురించి మాట్లాడుతోంది. "క్లైమేట్ చేంజ్" గురించి సమావేశాలు నిర్వహిస్తోంది. "బయోడైవర్సిటీ కన్జర్వేషన్" గురించి విధానాలు రూపొందిస్తోంది. కానీ ఆదివాసులు ఈ పదజాలం లేకుండానే ప్రకృతి పరిరక్షణను జీవన విధానంగా మలుచుకున్నారు.

వారు ప్రకృతిని కాపాడటం గురించి ఉపన్యాసాలు ఇవ్వలేదు. దానిని ఆచరించారు.

వారు పర్యావరణ సిద్ధాంతాలను రచించలేదు. వాటిని జీవించారు.

వారు ప్రకృతిని స్వంతం చేసుకోవాలని అనుకోలేదు. దానితో సహజీవనం చేశారు.

ఈ నేపథ్యంలో ఆదివాసులు కేవలం ఒక సామాజిక వర్గం మాత్రమే కాదు; మానవ నాగరికతకు ఒక ప్రత్యామ్నాయ ఆలోచనా విధానాన్ని అందించే సమాజం.

అభివృద్ధిని సాధారణంగా స్థూల జాతీయోత్పత్తి, పారిశ్రామిక వృద్ధి, పట్టణీకరణ, సాంకేతిక పురోగతి వంటి సూచికలతో కొలుస్తున్నారు. అయితే అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధేనా? లేక ప్రకృతి, సమాజం, సంస్కృతి, మానవ సంక్షేమం మధ్య సమతుల్యతను సాధించడమా?

ఈ ప్రశ్నకు ఆదివాసుల జీవితం ఒక ప్రత్యామ్నాయ సమాధానాన్ని అందిస్తుంది. వారు సంపదను కూడబెట్టడం కంటే వనరులను పంచుకోవడాన్ని ముఖ్యంగా భావించారు. ప్రకృతిని జయించడం కంటే ప్రకృతితో సహజీవనం చేయడాన్ని ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసులు కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులు మాత్రమే కాదు; భవిష్యత్తు అభివృద్ధి నమూనాలపై ప్రపంచానికి పాఠాలు చెప్పగలిగే సామాజిక గురువులు.

ప్రకృతి జ్ఞానం: విశ్వవిద్యాలయాలకు అతీతమైన విజ్ఞానం

ఆధునిక విజ్ఞానం ప్రయోగశాలలలో పుడుతుంది. ఆదివాసీ విజ్ఞానం ప్రకృతి మధ్యలో పుడుతుంది. అడవిలో ఏ మొక్క ఔషధంగా పనిచేస్తుంది? ఏ ఋతువులో ఏ పంట వేయాలి? జంతువుల ప్రవర్తన ద్వారా వాతావరణ మార్పులను ఎలా అంచనా వేయాలి? నీటి వనరులను ఎలా సంరక్షించాలి? వంటి అంశాలలో ఆదివాసుల అనుభవజ్ఞానం విశేషమైనది.

ఈ జ్ఞానం కేవలం స్థానిక అవసరాలకు మాత్రమే పరిమితం కాదు. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలకు కూడా ఇది ఉపయోగపడగలదు. అందుకే సంప్రదాయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక విజ్ఞానంతో అనుసంధానించాల్సిన అవసరం పెరుగుతోంది.

ఒక ఆదివాసీ భాష అంతరించిపోతే కేవలం పదాలు మాత్రమే అంతరించవు. ఆ భాషలో నిక్షిప్తమైన ప్రకృతి జ్ఞానం కూడా కనుమరుగవుతుంది. స్థానిక మొక్కల పేర్లు, ఔషధ సంప్రదాయాలు, ప్రకృతి పరిశీలన పద్ధతులు, వాతావరణ సూచనలు---ఘశ్రీశ్రీ ఎఱయిఖజూ–జూఖుతీ ఎట్ష్ట్రీ ష్ట్రవ శ్రీఖఅస్త్రఖుస్త్రవ.

అందువల్ల ఆదివాసీ భాషల పరిరక్షణ అనేది కేవలం సాంస్కృతిక బాధ్యత కాదు. అది జ్ఞాన పరిరక్షణకు సంబంధించిన అంశం. చరిత్రలో ఒక విచిత్రమైన వ్యంగ్యం దాగి ఉంది. ప్రకృతిని నాశనం చేసినవారు అభివృద్ధి చెందినవారయ్యారు. ప్రకృతిని కాపాడినవారు వెనుకబడినవారయ్యారు. అత్యధిక కాలుష్యాన్ని సృష్టించిన సమాజం ఆధునికమైంది. అత్యల్ప కార్బన్ అడుగుజాడలను మిగిల్చిన సమాజం అనాగరికమైంది. ఇది కేవలం సామాజిక అన్యాయం కాదు. ఇది మానవ మేధస్సు చేసిన నైతిక తప్పిదం. నేడు ప్రపంచం ప్రకృతి పరిరక్షణ గురించి మాట్లాడుతున్న సమయంలో, ప్రకృతిని పరిరక్షించిన సమాజాల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మరింత పెరిగింది.

స్వాతంత్ర్యం తర్వాత ఆదివాసుల గురించి జరిగిన చర్చలలో ఎక్కువ భాగం సంక్షేమ అంశాల చుట్టూనే తిరిగింది. కానీ ఆదివాసుల ప్రశ్న అనేది కేవలం సంక్షేమానికి సంబంధించినది కాదు. అది నాగరికత భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న. ఎందుకంటే నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సంక్షోభాలు---వాతావరణ మార్పు, నీటి కొరత, జీవ వైవిధ్య క్షీణత---ఇవన్నీ ప్రకృతితో మనిషి సంబంధం దెబ్బతినడం వల్లే ఉద్భవించాయి. ఈ సమస్యలకు పరిష్కారాలు వెతుకుతున్న సమయంలో ప్రకృతితో సహజీవనం చేసిన సమాజాల అనుభవాలను నిర్లక్ష్యం చేయడం మేధోపరమైన పొరపాటు అవుతుంది. ఆదివాసుల గురించి చర్చించినప్పుడు అభివృద్ధి మరియు హక్కుల మధ్య సమతుల్యత అత్యంత కీలకమైన అంశం. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు వారికి అందాలి. అదే సమయంలో వారి సంస్కృతి, భూమి, అడవులు, జీవన విధానంపై ప్రతికూల ప్రభావం పడకూడదు.

నిజమైన అభివృద్ధి అనేది ప్రజల భాగస్వామ్యంతో, వారి అవసరాలు మరియు విలువలను గౌరవిస్తూ జరగాలి. అభివృద్ధి పేరుతో నిర్వాసితులను చేయడం, వారి సాంస్కృతిక మూలాలను కోల్పోయే పరిస్థితి కల్పించడం స్థిరమైన పరిష్కారం కాదు. 21వ శతాబ్దాన్ని వాతావరణ సంక్షోభ శతాబ్దంగా అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసుల జీవన తత్వం కొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది. పరిమిత వినియోగం, ప్రకృతి పట్ల గౌరవం, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వనరులను వినియోగించడం వంటి విలువలు నేడు ప్రపంచ విధాన చర్చల కేంద్రంగా మారాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ విలువలను ఆదివాసులు శతాబ్దాలుగా ఆచరిస్తున్నారు.

ఆదివాసులను అర్థం చేసుకోవడం అంటే భవిష్యత్తును అర్థం చేసుకోవడం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మనం ఆదివాసులను కేవలం ఒక సామాజిక వర్గంగా చూడకూడదు. వారు ప్రకృతితో మానవ సంబంధాల చరిత్రను తమ జీవితాల్లో మోస్తున్న సమాజాలు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాలు ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ప్రకృతిని జయించే అభివృద్ధి నమూనా తన పరిమితులను చేరుకుంది. ఆర్థిక వృద్ధి అవసరమే. సాంకేతిక పురోగతి అవసరమే. కానీ ఇవన్నీ ప్రకృతి విధ్వంసానికి మూల్యంగా సాధించబడితే, ఆ అభివృద్ధి దీర్ఘకాలికంగా నిలబడదు. అందుకే ఆదివాసుల పరిరక్షణను కేవలం సంక్షేమ కార్యక్రమాల కోణంలో చూడడం సరిపోదు. వారి భూమి హక్కులను రక్షించాలి. వారి భాషలను సంరక్షించాలి. వారి సంస్కృతిని గౌరవించాలి. వారి సంప్రదాయ జ్ఞానాన్ని అభివృద్ధి చర్చల్లో భాగం చేయాలి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మనకు చివరికి ఒకే సందేశాన్ని అందిస్తుంది. భూమిని కాపాడాలంటే అడవులను కాపాడాలి.

అడవులను కాపాడాలంటే ఆదివాసులను గౌరవించాలి.

ఆదివాసులను గౌరవించాలంటే వారి జ్ఞానాన్ని, వారి జీవన తత్వాన్ని, వారి ప్రకృతి దృష్టిని అర్థం చేసుకోవాలి.



21వ శతాబ్దంలో మానవ నాగరికతకు అత్యంత అవసరమైన ప్రశ్న "ఎలా అభివృద్ధి చెందాలి?" అనేది కాదు.

"ప్రకృతితో కలిసి ఎలా అభివృద్ధి చెందాలి?" అనేదే అసలు ప్రశ్న.

ఆ ప్రశ్నకు సమాధానం వెతుకుతున్న ప్రపంచానికి ఆదివాసులు ఒక జ్ఞాపకం కాదు.

ఒక ప్రత్యామ్నాయం. ఒక మార్గదర్శకం.

ఒక భవిష్యత్ దర్శనం.

# జాతీయ రహదారి అధికారుల తీవ్ర అలసత్వం

**కుప్టి బ్రిడ్జి ప్రహరీ గోడ నిర్మాణం మందకోడి.. వాహనదారులు, ప్రజల అవస్థలు!**







**నేరడిగొండ, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుప్టి వద్ద ఉన్న 44వ నంబరు జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు జరుగుతున్నా నేషనల్ హైవే అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఇక్కడ వారానికి ఒక ప్రమాదం జరుగుతున్నప్పటికీ అధికా రుల్లో చలనం కరువైంది. పాత బ్రిడ్జి వద్ద ప్రహరీ గోడ పునర్నిర్మాణ పనులను మూడు నెలల క్రితం ప్రారంభించినప్పటికీ, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా పనులు నిలిచిపోయాయి. నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ బ్రిడ్జి పొడవునా డ్రమ్ములను అడ్డంగా పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటుతున్న ప్రయాణికులు :**

కుప్టి పరిధిలోని కుప్టి, కుమారి, తర్లం, గాజిలి, గాంధారి, దెమ్మె, కౌఠ , రాంనగర్ తదితర గ్రామాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే కుప్టి బస్టాండ్ మార్గం గుండానే ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే, హైవే అధికారులు ఇక్కడ ఎత్తైన ప్రహరీ కంచెను నిర్మించడంతో ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారాయి. ఎత్తుగా ఉన్న కంచెను దాటే క్రమంలో ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని హైవేను దాటాల్సి వస్తోంది.

**చీకటి, మోకాళ్ల లోతు నీళ్లు.. క్రిమి కీటకాల భయం :**

మరోవైపు హైవే కింద ఉన్న బ్రిడ్జి మార్గం గుండా వెళ్దామంటే అక్కడ ఎలాంటి వెలుతురు లేక చీకటిగా ఉంటోంది. దానికితోడు వర్షం పడితే చాలు మోకాళ్ల లోతులో నీరు చేరుతుండడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ నీటిలో తరచూ పాములు, విషపూరిత క్రిమి కీటకాలు కనిపిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం**

**- సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి**

ప్రజలు పడుతున్న ఈ తీవ్ర ఇబ్బందులను స్థానిక గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యల తీవ్రతను నేషనల్ హైవే అధికారులకు వివరించగా, "త్వరలోనే సదుపాయాలు కల్పిస్తాం" అని కాలయాపన సమాధానాలు చెబుతున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించకపోతే త్వరలోనే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామ హృదయ కలశ కార్యక్రమం

**- మామడ లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**- మంగళహారవతులతో మేల తాళాలతో కలశాల ఊరేగింపు**

**- శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వికాస తరంగిణి**

**- ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల్లో 1008 ఆలయాల సందర్శన**

**మామడ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) :** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని (పుట్టినరోజు) రెండు తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో ఒక వెయ్యి ఎనిమిది ఆలయా లలో కలిశారాధన జరిపి ఆ కలశాలను స్పర్శించి ప్రతి భక్తులు కొద్ది అక్షతలు మేర బియ్యాన్ని అందులో సమర్పించి శ్రీరామ హృదయ కలశ స్పర్శతో సుఖశాంతులు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని జీయర్ స్వామి రానున్న దీపావళి వరకు జరిగే పుట్టినరోజుకు భాగ్యనగరం హైదరాబాదులోని శంషాబాద్ సమీపాన గల ముచ్చింతల్ రామానుజ ట్రస్ట్‌కు చేరుతోందని వికాస తరంగిణి బాధ్యతలు తెలిపారు.





నిర్మల్ జిల్లా వికాస తరంగిణి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కలశాలు ఆయా దేవాలయాల్లోకి స్వాగతం పలికి దాంట్లో భాగంగా మామడ మండలం లోని పొన్కల్, మామడ మండలంలోని శ్రీ వెంకటేశ్వర మరియు మామడ స్వామి వారి ఆలయంలో మొదట కళాశాలకు పూజలు అర్చకుల తో నిర్వహించగా మహిళలు మేళ తాళాలతో మంగళారతుల తో ఘనంగా కలశాలను ఎదుర్కొని ఆలయంలో తీర్థప్రసాదాలు స్వీకరించి తల అక్షంతల మేర బియ్యాన్ని కలశంలో వేసి కృతజ్ఞులయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వికాస తరంగి సభ్యులు మరియు వివిధ గ్రామ సర్పంచుల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు, యువకులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఘనంగా శతావధానం ప్రారంభం

**- 25 మంది సమస్యాపృచ్ఛకుల ప్రశ్నలకు అవధాని మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ అద్భుత పూరణలు**

**- మూడు రోజులపాటు కొనసాగనున్న సాహితీ మహోత్సవం**





**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి మంచిర్యాల ఆధ్వర్యంలో శతావధాన షడానన, శతావధాన పూర్ణచంద్ర, శతావధాన భట్టవర్ధన, శతావధాన ద్యుమణి, చెన్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) డాక్టర్ మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ గారిచే నిర్వహిస్తున్న శతావధానం శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ (మార్వాడి) మందిరంలో ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ శతావధాన కార్యక్రమం తొలి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాహిత్యాభిమానులు, పండితులు, అవధాన ప్రియుల సమక్షంలో వైభవంగా కొనసాగింది. హైకోర్టు అడ్వకేట్, సంస్కృత బోధకులు, సాహితీవేత్త శ్రీ నారుమంచి అనంతకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయ శర్మతో పాటు పలువురు సాహితీవేత్తలు, పండితులు, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శతావధానంలో భాగంగా 25 మంది సమస్యాపృచ్ఛకులు వివిధ అంశాలపై క్లిష్టమైన ప్రశ్నలు, సమస్యలు, సాహిత్యపరమైన సవాళ్లను అవధాని డాక్టర్ మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ ముందుంచగా, వాటికి ఆయన తన అపారమైన పాండిత్యం, ధారణాశక్తి, ఆశుకవిత్వ ప్రతిభతో చక్కని పూరణలు అందించారు. అవధాని గారి ప్రతిభను చూసి సభికులు పలుమార్లు హర్షధ్వానాలతో అభినందించారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు మాట్లాడుతూ అవధానం అనేది కేవలం ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ప్రక్రియ కాదని, అపారమైన జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భాషా పాండిత్యం, ఛందస్సుపై పట్టు, ఆశుకవిత్వ ప్రతిభ, సమయస్ఫూర్తి వంటి అనేక లక్షణాల సమ్మేళనమని పేర్కొన్నారు. ఇలాంటి అరుదైన సాహిత్య ప్రక్రియను మంచిర్యాల వంటి ప్రాంతంలో మూడు రోజులపాటు నిర్వహిం చడం అభినందనీయమని అన్నారు. తెలుగు సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో శతావధాన కార్యక్రమాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని పలువురు భక్తులు, సాహిత్యాభిమానులు పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో యువత సాంకేతికత వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్న నేపథ్యంలో మన ప్రాచీన సాహిత్య సంప్రదాయాలు, సంస్కృతం, తెలుగు పద్య సాహిత్యం, అవధాన విద్య వంటి విశిష్టమైన కళలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ వంటి ప్రతిభావం తులైన అవధానుల కార్యక్రమాలను ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రోత్సహించాలని కోరారు. మొదటి రోజు కార్యక్రమంలో మరుమాముల దత్తాత్రేయ శర్మ, కంది శంకరయ్య, శతావధాని చేపూరి శ్రీరామ్, సుబ్బాయమ్మ, దండ నాయకుల వామన్‌రావు, అల్లాడి శ్రీనివాస్, నోముల చంద్రశేఖర్, గొల్లపల్లి బ్రహ్మయాచార్య, గనపురం సంతోష్, పెంచాల శ్రీనివాస్, డాక్టర్ దాసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శతావధానంలో భాగంగా తొలి రోజు సమస్యాపూరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తికాగా, రానున్న రెండు రోజుల్లో దత్తపది, వర్ణన, ఆశువులు తదితర అవధాన ప్రక్రియలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఆదివారం, 10వ తేదీ సోమవారం కూడా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శతావధాన కార్యక్రమానికి సాహిత్యాభిమానులు, పండితులు, విద్యార్థులు, కవులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి సమయపాలన పాటిస్తూ అందరూ హాజరై అవధాని ప్రతిభను ఆస్వాదించాలని అధ్యక్షులు: దండనాయకుల వామన్‌రావు, ప్రధాన కార్యదర్శి: అల్లాడి శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు





**మంచిర్యాల, 8, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ ఆదేశానుసారం వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. ప్రియాంక, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె. సరిత, కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం, క్రమశిక్షణతో పాటు కళాశాల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో తల్లిదండ్రుల కమిటీని ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఇందులో కె. శంకర్ అధ్యక్షుడిగా, చ. ఉదయ శ్రీ ఉపాధ్యక్షురాలిగా, ఎల్. రాజు ప్రధాన కార్యదర్శిగా, పి. రేవతి కోశాధికారిగా, ఎన్. లత సంయుక్త కార్యదర్శిగా, ఎం.రాజేశ్వరి సభ్యురాలు--1గా, కె.లచ్చు సభ్యుడు--2గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతనంగా ఏర్పడిన తల్లిదండ్రుల కమిటీ సభ్యులు విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యానికి సహకరిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కళాశాల యాజమాన్యంతో కలిసి పనిచేస్తామని అన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యార్థుల భవిష్యత్తుకు మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నూతనంగా ఎన్నికైన తల్లిదండ్రుల కమిటీ సభ్యులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అకాడమిక్ కోఆర్డినేటర్ బి.ప్రియాంక, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె. సరిత, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# శ్రీ సేవ పబ్లిక్ స్కూల్‌లో వైభవంగా తెలంగాణ బోనాల వేడుకలు



**నేరడిగొండ ఆగస్టు 08(ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని శ్రీ సేవ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగైన బోనాల ఉత్సవాలను శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రధారణతో నెత్తిన బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. విద్యార్థుల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణం తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ నానక్ సింగ్, ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ దాస్ మాట్లాడుతూ... మట్టివాసన, మన సంస్కృతిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. విద్యార్థుల్లో మన సాంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవం పెంపొందించేందుకే పాఠశాలలో ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చాణక్య స్కూల్లో ఘనంగా బోనాల పండుగ




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 8, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని చాణక్య పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాల పండుగ ప్రత్యేకతను చాటారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ సిహెచ్. వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంలో ఇలాంటి పండుగల నిర్వహణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

విద్యార్థులు బోనాల పండుగకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రెస్ భవన్ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయలని ఎమ్మెల్యేకు వినతి



**జన్నారం, ఆగస్ట్ 8 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనానికి చుట్టూ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రెస్ భవనకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల భవనం కు రక్షణ లేకుండా పోయిందని ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్, గౌరవ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య, ఉపాధ్యక్షులు ఎంబడి మల్లేశం, ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టు నుండి నీటి విడుదల-రైతులకు ఊరట



**జన్నారం, ఆగస్ట్ 8 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ నిర్మల్ జిల్లా లోని కడెం ప్రాజెక్టు నుండి ఆదివారం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలోని రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి అనుగుణంగా పంటలను ప్రణాళిక బద్దంగా వేసుకోవాలని, అదేవిధంగా నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. సాగునీరు కోసం రైతులు అధైర్యపడవద్దని,రైతు సంక్షేమానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కట్టుబడి ఉన్నారని అన్నారు.రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కడం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం నిధుల మంజూరులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.

# పంపుల ప్రారంభం బీఆర్ఎస్ పోరాట ఫలితమే

- మేఘారెడ్డికి విమర్శించే నైతికత ఎక్కడిది?
- హెచ్చరికలతోనే సర్కార్ దిగొచ్చిందన్న గులాబీ నేతలు

వనపర్తి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) పరిధిలోని ఎల్లూరు, జొన్నలబొగడ, గుడిపల్లి రిజర్వాయర్ల నుంచి రైతులకు సాగునీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మేఘారెడ్డికి విమర్శించే నైతికత ఎక్కడిదనీ, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి ప్రాజెక్టులు, సాగునీటి అంశాలపై అవగాహన లేదంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు అన్నారు. అవగాహన లేని ప్రకటనలతో ప్రజల్లో ఎమ్మెల్యే చులకన అవుతున్నారని విమర్శించారు. కేఎల్ఐ పరిధిలో సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. జూరాల ప్రాజెక్టుకు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భారీగా వరద నీరు వస్తున్నందున దానిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ హెచ్చరికల తర్వాతే మోటార్లు?**

ఈ నెల 11న నార్లాపూర్ రిజర్వాయర్ ముట్టడికి పిలుపునిస్తామని బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో హెచ్చరించిన తర్వాతే ప్రభుత్వం కేఎల్ఐ మోటార్లను ఆన్ చేసిందని నాయకులు ఆరోపించారు. ఎల్లూరు, జొన్నలబొగడ, గుడిపల్లి రిజర్వాయర్లలో మోటార్లు ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించడం కూడా బీఆర్ఎస్ ఒత్తిడి ఫలితమేనన్నారు. అయితే మోటార్లు నడుపుతున్నామని చెబుతున్నా రైతులకు సాగునీరు మాత్రం విడుదల చేయడం లేదని ఆరోపించారు. గుడిపల్లి రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నప్పటికీ కాలువలకు నీటిని విడుదల చేయలేదని పేర్కొన్నారు.

**తాగునీటికే పరిమితం చేస్తే ఎలా?**

ఎల్లూరు, గుడిపల్లి, జొన్నలబొగడ రిజర్వాయర్లను తాగునీటి అవసరాల కోసం నింపేందుకు మాత్రమే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రైతులకు సాగునీరు అందించడంపై చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేఎల్ఐ పరిధిలోని సుమారు 500 చెరువులు, కుంటలను వెంటనే నింపి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎల్లూరు, జొన్నలబొగడలో మోటార్ల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. జొన్నలబొగడలో ఒక్క మోటారే నడుస్తోందని తెలిపారు. గుడిపల్లిలోకి నీటిని ఎత్తిపోస్తున్నా కాలువలకు



సాగునీరు విడుదల కాలేదని అన్నారు.

**వానాకాలం, యాసంగికి నీరివ్వాలి**

కేఎల్ఐ పంపులు సుమారు 200 రోజులపాటు నడిపే అవకాశం ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్ కోరారు. వానాకాలం, యాసంగి పంటలకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ జూరాల ప్రాజెక్టులో నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసి రిజర్వాయర్లను నింపి పంటలకు సాగునీరు అందించారని వారు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతోందని విమర్శించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని వారు ఆరోపించారు. సాగునీటి విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కె.మాణిక్యం, గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, ధర్మశాస్త్ర, మహేశ్వర్‌రెడ్డి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1,60 లక్షల చెక్కు అందజేత

-ప్రతి కుటుంబానికి ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా పథకం ఒక వరం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి): ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని సంఘం రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'కుటుంబ భరోసా' పథకం ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ కుటుంబానికి అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ ఈ పథకంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. మక్తల్ పట్టణంలోని ఏఎంఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కుటుంబ భరోసా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాధవరెడ్డి రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన మక్తల్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ కాడ్గి వెంకటేష్ కుటుంబానికి కుటుంబ భరోసా పథకం కింద రూ.1.60 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఇది రాష్ట్రంలో 187వ కుటుంబ భరోసా సహాయమని మాధవరెడ్డి తెలిపారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు నెలకు రూ.10 నుంచి రూ.100 వరకు భరోసా మొత్తాన్ని చెల్లిస్తారని ఆయన వివరించారు. ప్రమాదం, గుండెపోటు లేదా ఇతర కారణాలతో సభ్యుడు మృతి చెందినప్పుడు రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లంతా కలిసి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 187 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఇకపై ఫోటో, వీడియో గ్రాఫర్లతో పాటు వారి భార్యలకు కూడా కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపజేస్తున్నామని మాధవరెడ్డి వెల్లడించారు. ప్రతి సభ్యుడు తన భార్యను కూడా ఈ పథకంలో చేర్పించాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఫోటోగ్రాఫర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాధవరెడ్డి అన్నారు. ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలని, మండల, జిల్లా కేంద్రాల్లో ఫోటో భవనాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ నాగరాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్ గౌడ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీలు చంద్రశేఖర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ రమేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, గద్వాల జిల్లా అధ్యక్షుడు శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రహమత్, శిరీష్ కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజు, మండల కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ కె.పాపిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టు చివరి ఎకరాకూ నీరు అందించడమే లక్ష్యం

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటికి సంబంధించిన సమస్యలు, పెండింగ్ పనులు, కొత్తగా చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శనివారం హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛాంబర్‌లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశానికి హాజరుకాలేకపోవడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో నియోజకవర్గానికి



సంబంధించిన అంశాలపై సవివరంగా చర్చించారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి వనరుల సమస్యలను గుర్తించి, ప్రతి అంశంపై వారం రోజుల్లో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించేలా అవసరమైన పనులను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అధికారుల నుంచి నివేదికలు అందిన వెంటనే వాటిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ సీఈ రహీమ్‌ద్దీన్, ఎస్ఈ చంద్రశేఖర్, డీసీ వెంకట్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తికి ఐదు కొత్త భవనాలు!

- మేఘారెడ్డి ప్రతిపాదనలు.. పొన్నం హామీ!

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి పలు కీలక అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించారు. ప్రధానంగా శాస్త్రీయ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌తో కూడిన జిల్లా రవాణా కార్యాలయ నూతన భవనం, నాలుగు బీసీ సంక్షేమ విద్యాసంస్థలకు నూతన భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రతిపాదించిన భవనాలు ఇవే..

- శాస్త్రీయ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌తో కూడిన జిల్లా రవాణా కార్యాలయ నూతన భవనం
- చిట్యాల (వనపర్తి)లో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర) నూతన భవనం
- కడుకుంట్లలో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర) నూతన భవనం
- పెబ్బేరులో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నూతన భవనం
- వెల్టూరులో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నూతన భవనం

వనపర్తి జిల్లాలో రవాణా మౌలిక వసతులను బలోపేతం చేయడంతోపాటు బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించేందుకు నూతన భవనాల నిర్మాణం అవసరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి మంత్రికి వివరించారు. ఆయా ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న వసతులు, భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని భవనాలను



మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి, ఆయా శాఖల పరిధిలో అవసరమైన ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే మంజూరీలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లకుంట శివాలయ ప్రతిష్ఠకు విరాళం-5 వేల మందికి అన్నదానం

దాత దంపతులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు

గద్వాల ఆగస్టు 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాల పట్టణంలోని నల్లకుంట శివాలయ నిర్మాణం పూర్తయింది.ఆలయ ప్రతిష్ఠ,ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు ఈ నెల 19 నుంచి 23వ,తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా శివలింగం,వినాయకుడు,కుమార స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, హోమాలు,యజ్ఞాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.23వ, తేదీన ప్రతిష్ఠ



కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.అన్నప్రసాద వితరణకు గద్వాలకు చెందిన దాత దంపతులు మరిడి సుమలత–శ్రీకాంత్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) ముందుకు వచ్చి సుమారు 5 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు విరాళం అందజేశారు.పలు సామాజిక,ధార్మిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న వీరు నది అగ్రహారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి పురాతన ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో పేదలకు ప్రతిరోజూ అన్నదానం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు.నల్లకుంట శివాలయ ప్రతిష్ఠ సందర్భంగా 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణకు విరాళం అందించిన దాత దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారి కృపాకటాక్షాలు దాత కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ ప్రతిష్ఠ,ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ కోరింది.ఆలయ నిర్మాణం,ప్రతిష్ఠా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించదలచిన దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని,అవసరమైతే వారి వద్దకు వచ్చి విరాళాలు స్వీకరిస్తామని తెలిపారు.ఈ పుణ్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా విరాళాల సేకరణ కార్యక్రమంలో నల్లకుంట శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్రాములు (టీచర్),కోశాధికారి శాసనూరు నాగరాజుశెట్టి,కార్యదర్శి సోనీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్‌తోనూ అధిక ఆదాయం పొందొచ్చు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

గద్వాల ఆగస్టు 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్‌లో నీటి లభ్యతపై స్పష్టత లేనందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని కోరారు.జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి ప్రస్తుతం పెద్ద ఎత్తున వరద నీరు వస్తున్నప్పటికీ, జిల్లాలోని రిజర్వాయర్లు,చెరువులు,కుంటలను నింపడంతో పాటు వచ్చే వేసవి వరకు ప్రజల తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.జూరాల ప్రధాన కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ వరద తగ్గుముఖం పడితే కాలువలకు నీటి సరఫరా నిలిపివేసే అవకాశం ఉందన్నారు.దీంతో ఖరీఫ్ సీజన్ మొత్తం కాలువల ద్వారా నీటి విడుదల ఉంటుందా లేదా అనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదని పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటికే ఆయకట్టు రైతులకు వరి సాగు చేయవద్దని సూచించినట్లు తెలిపారు.ఈ నెల 7న హైదరాబాద్ నుంచి పలువురు మంత్రులు,ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి ఖరీఫ్‌లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినట్లు చెప్పారు. కందులు, మిర్చి, మొక్కజొన్న, పెసలు,మినుములు,కూరగా



యలు తదితర ఆరుతడి పంటల ద్వారా రైతులు మంచి ఆదాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం'ఆత్మనిర్భర్ భారత్'పప్పు దినుసుల పథకం కింద సబ్సిడీపై కందులు, మినుముల విత్తనాలను అందజేస్తున్నందున రైతులు సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వరి పంటకు సుమారు నాలుగు నెలల పాటు మడుల్లో నీరు నిల్వ ఉంచాల్సి ఉంటుందని,అందువల్ల తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలు రైతులకు మేలు చేస్తాయని న్నారు.పంటల వైవిధ్యం,పంట మార్పిడి విధానాలతో నేల సారవంతత పెరగడంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పందిరి కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పందిరి నిర్మాణానికి ఒక్కో రైతుకు రెండున్నర ఎకరాల వరకు ఐదు యూనిట్ల చొప్పున, ఒక్కో యూనిట్‌కు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తోందని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగును కూడా ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రోత్సహిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కల మధ్య అంతర పంటలుగా మూడేళ్లపాటు పప్పు దినుసులు,కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.నాలుగో సంవత్సరం నుంచి పామ్ గెలలు దిగుబడి వస్తాయని, వాటిని సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ఆయిల్‌పామ్ తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను అందించడంతో పాటు బిందు సేద్య పరికరాలను కూడా అందజేస్తోందన్నారు.ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్‌పామ్‌కు మంచి డిమాండ్ ఉన్నందున రైతులు వరి వంటి సాంప్రదాయ పంటలకు త్యామ్నాయంగా అధిక ఆదాయం వచ్చే పామ్ తోటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకాంక్షించారు.

## మల్దకల్ ఆదిశీలా క్షేత్రంలో సప్తాహ భజన ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలి

మల్దకల్ ఆగస్టు 08(ప్రజా జ్యోతి): మల్దకల్ ఆదిశీలా క్షేత్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర



స్వామి దేవాలయంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శనివారం సప్తాహ భజన కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి,అఖండ జ్యోతిని వెలిగించి సప్తాహ భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వరుణదేవుని కరుణ ప్రతి ఒక్కరిపై ఉండాలని,శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి చింతలముని దేవాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.కార్యక్రమంలో ధీరేంద్రదాస్, మధుసూదనాచారి,రమేష్,సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,పట్వారీ అరవిందరావు, బాబురావు,జమ్ములమ్మ దేవాలయ ఈఓ పురందర్,అన్నదాత నల్లారెడ్డి, చంద్రశేఖర్‌రావు,గడ్డం కృష్ణారెడ్డి,సీతారామ్‌రెడ్డి,పటేల్ ప్రభాకర్‌రెడ్డి,సత్యరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,బండ్ల రాజశేఖర్‌రెడ్డి,విక్రమ్‌సింహారెడ్డి,ఏ క్లాస్‌పురం నాగేశ్వర్‌రెడ్డి,గట్టు విజయ్‌కుమార్,జంబుర ◌ామన్ గౌడ్,నరేందర్,మధు,పెద్దపల్లి అజయ్,వెంకటన్న, నారాయణ,సవారన్న,రాముడు,పద్మారెడ్డి,ఆర్యవైశ్య నాయకులు నాగరాజు, శ్రీనివాసులు,హార్మోనిస్ట్ రాఘవేంద్రాచారి,ప్రసాద్,భజన మండలి సభ్యులు,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం కోసం కాదు.. రైతు సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

వనపర్తి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): రైతులకు సాగునీరు అందడం లేదని, కృష్ణాలో వరదలు వస్తున్నా ప్రభుత్వం నీటిని వినియోగించుకోవడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. నీటిపారుదల వ్యవస్థలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను తెలుసుకోకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు.

**ఆగస్టు 1 నుంచే లిఫ్ట్–1 ప్రారంభం**

ఎంజీకేఎల్ఐ లిఫ్ట్–1 పంపుల ద్వారా ఆగస్టు 1 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని పేర్కొన్నారు. ఎల్లూరు రిజర్వాయర్ సామర్థ్యం 0.355 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.34 టీఎంసీల నీరు ఉందన్నారు. సింగోటం రిజర్వాయర్ సామర్థ్యం 0.55 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.40 టీఎంసీల నీరు ఉందని వివరించారు.

**లిఫ్ట్–2 కూడా పనిచేస్తోంది**

ఆగస్టు 1 నుంచే లిఫ్ట్–2 ద్వారా నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని మేఘారెడ్డి తెలిపారు. జొన్నలబొగడ రిజర్వాయర్ సామర్థ్యం 2.14 టీఎంసీలు కాగా, ఆగస్టు 7 నాటికి నీటిమట్టం 404.80 మీటర్లకు చేరిందన్నారు. ప్రస్తుత నిల్వ 1.753 టీఎంసీలు కాగా, మూడు పంపుల ద్వారా 2,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 2,100 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉందని చెప్పారు. అంటే మూడు పంపులు పనిచేస్తూ నీటిని ఎత్తిపోస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు.

**కాలువలకు నీటి విడుదల**

29వ ప్యాకేజీ కల్వకుర్తి ఎడమ కాలువ ద్వారా ఆగస్టు 8న 2,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆగస్టు 6 నుంచే లిఫ్ట్–3 కూడా ప్రారంభమైందన్నారు. గుడిపల్లిగట్టు రిజర్వాయర్ సామర్థ్యం 0.62 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.42 టీఎంసీల నీరు ఉందని చెప్పారు.

**అన్ని కాలువలకు సాగునీరు**

ఆగస్టు 7న అన్ని కాలువలకు సాగునీటిని విడుదల చేశామని, ఆగస్టు 8 ఉదయం గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లు ఎత్తి కాలువలకు నీటిని విడుదల చేసినట్లు మేఘారెడ్డి వెల్లడించారు. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉన్నప్పటికీ మోటర్లు ఆన్ చేయలేదని, రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని ఆరోపించడం సరికాదన్నారు.

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

రైతుల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మేఘారెడ్డి అన్నారు. ప్రచారం కోసం కాకుండా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. పంపులు ఎప్పుడు ప్రారంభించామో తేదీలతో సహా చెబుతున్నామని, ఎంత నీటిని ఎత్తిపోశామో, రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందో, కాలువలకు ఎప్పుడు నీరు విడుదల చేశామో లెక్కలతో వెల్లడిస్తున్నామని తెలిపారు. జాతీయ ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవాలంటే సంబంధిత అనుమతులు అవసరమనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు అన్ని విధాలా



అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నారని మేఘారెడ్డి తెలిపారు. రైతులు సాగుచేసిన పంటలను ఒక్క ఎకరం కూడా ఎండనివ్వకుండా చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. రాజకీయంగా విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు కూడా వాస్తవాలను పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు.

## రాయపర్తిలో ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**రాయపర్తి ఆగస్టు 8 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుడ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు,అభిమానులు,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య మాట్లాడుతూ ఝాన్సీ రెడ్డి ఇలాంటి వివాహ మహోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,గొప్ప సేవ మూర్తి ఝాన్సీ రెడ్డి,దంపతులిద్దరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మండల ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు,అభిమానులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు





**వర్ధన్నపేట ఆగస్టు 8,ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామానికి చెందిన పైండ్ల కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు శనివారం నల్లబెల్లి గ్రామానికి చేరుకుని కుమారస్వామి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కౌడగని రాజేష్ కన్నా, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయాల దిలీప్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి, బిర్రు రాజు, జక్కి గోపాల్, ముత్యం యాకయ్య, జన్నపు రెడ్డి సంపత్ రెడ్డి, వడ్డే నారాయణ, బిర్రు సురేందర్, మరుపట్ల ప్రశాంత్, బిర్రు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నపేగు బంధం గొప్పది.. అమ్మకు తలకొరివి పెట్టిన కూతురు..!

**- తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన నలుగురు కూతుర్లు**

**- శోకసంద్రంలో శాయంపేట**




**సంగెం, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన ముంత అయిలమ్మ (78) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. మృతురాలికి నలుగురు కూతుళ్లు ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో, ఆచార వ్యవహారాలకు అతీతంగా కూతురే తన తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించి, తలకొరివి పెట్టి అమ్మ రుణం తీర్చుకుంది. తల్లికి అంతిమ వీడ్కోలు పలికిన దృశ్యం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. కూతురి ప్రేమను, ధైర్యాన్ని చూసి బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. శాయంపేట గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఘనంగా నాయినేని సంపత్ రావు జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరం ఏర్పాటు



**దామెర, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు రక్త దానం చేశారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కొత్తపేట క్రాస్ రోడ్ ఆరేపల్లి లోని ఎన్ఎస్సార్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చైర్మన్ నాయినేని సంపత్ రావు జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య ఎంతో అట్టహాసంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు హరితహారం లో భాగంగా మొక్కను నాటారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని సంపత్ రావు ప్రారంభించారు. జన్మదిన వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విద్యార్థుల మధ్య పుట్టినరోజును జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హరితహారం లో భాగంగా మొక్కను నాటుతూ ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటాలని సామాజిక అడవులను పెంపొందించడం మన బాధ్యత అని అన్నారు. అలాగే ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితులలో రక్తమనేది ఎంత అవసరమో తెలుపుతూ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్త దాన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా 60 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛంద సంస్థ వారు సేకరించారు. ఇదే సందర్భంలో ఎన్ఎస్సార్ విద్యాసంస్థ నుంచి 'ఎన్ఎస్సార్ విద్యా పురస్కార్' పేరుతో వివిధ అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందచేశారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం ఈ పురస్కారం కింద విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలలో భాగంగా పలువురు పాల్గొని సంపత్ రావు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో ఏనమాముల సిఐ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కళింగ రావు, డైరెక్టర్ స్వామి రావు, ముఖ్య సలహాదారు నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ రాజ్ కుమార్ జోషి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ శ్రీమతి మధులత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మచ్చాపూర్‌లో "మన గ్రోమోర్" స్టోర్ ప్రారంభం

**రైతుల సంక్షేమమే మన గ్రోమోర్ ప్రధాన లక్ష్యం : AMRO వీరన్న**







**సంగెం, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మన గ్రోమోర్" స్టోర్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు (ఎంఏఓ,ఏఈఓలు), గ్రామీణ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ తో పాటు కంపెనీ ప్రతినిధులు జెడ్ఎంఎం తిరుపతి రావు, అంరో వీరన్న, ఆడిటర్ రామకృష్ణ, స్థానిక మేనేజర్ మనోజ్, సీనియర్ మేనేజర్లు నాగరాజు, భాలునాయక్, మోహనరాజు, చంద్రమొగిలి, క్రియాజిన్ రాజు, చిరంజీవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు 200 మందికి పైగా రైతులు స్టోర్‌ను సందర్శించి, తమకు కావలసిన వ్యవసాయ ఉత్పత్తులను ఉత్సాహంగా కొనుగోలు చేశారు.

**అన్ని సేవలు ఒకే చోట-అంరో వీరన్న :** ఈ సందర్భంగా అంరో వీరన్న మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, సూక్ష్మ పోషకాలు మరియు పంటల సంరక్షణ ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటితో పాటు పంటల నిర్వహణలో రైతులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ నిపుణుల సాంకేతిక సలహాలు కూడా అందిస్తామన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు, సమయానుకూలమైన సేవలు అందించడం ద్వారా రైతుల వ్యవసాయాభివృద్ధికి, ఆర్థిక పురోగతికి తోడ్పడటమే "మన గ్రోమోర్" స్టోర్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభ ఏర్పాట్ల పరిశీలన..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభను నల్లబెల్లిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సభా వేదిక, ప్రాంగణం, ప్రజలు కూర్చునే ప్రాంతాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను మాజీ ఎంపీ వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితరులు పరిశీలించారు.

సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. సభా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన తీరు, కార్యకర్తలకు అందించిన ప్రోత్సాహం, ప్రజలతో ఉన్న అనుబంధం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

సంస్మరణ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండి రజనీ కుమార్, సారంగపాణి, జోరిక రమేష్, చింతం యాదగిరి, సదానందం, శివాజీతో పాటు పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుడు పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా అధినేత కేసీఆర్





**నర్సంపేట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట స్వర్గీయ పెద్ది దర్శన్ రెడ్డి కుటుంబానికి,పార్టీ తరపున రెండు కోట్ల 25 లక్షల రూపాయల అందజేత పార్టీ సీనియర్లు వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్న అధినేత కేసిఆర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని అధినేత కేసిఆర్ నిర్ణయించారు.ఇందులో భాగంగా, సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరోకోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు.పెద్ది సుదర్శన్ రెడ్డి తల్లి శ్రీమతి అమృతమ్మ వృద్ధాప్యంలో ఉన్నందున వారి బాగోగుల కోసం మరో 25 లక్షలు రూపాయలను తల్లి పేరు మీద బ్యాంకులో జమ చేయాలని కెసిఆర్ నిర్ణయించారు. తద్వారా మొత్తంగా, 2 కోట్ల 25 లక్షల రూపాయలను పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి భారత రాష్ట్ర సమితి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నది.ఇంతటితోనే కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని అధినేత తెలిపారు.ఈ మేరకు పార్టీ సీనియర్లతో పాటు వరంగల్ జిల్లా పార్టీ సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారనీ, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్**





**రాయపర్తి ఆగస్టు 8 ప్రజా జ్యోతి :** ప్రతీ ఒక్కరూ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగుర వేయాలి. అనే ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఒక్కరూ తమ తమ ఇళ్ళపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ తెలిపారు. శనివారం రాయపర్తి మండల కేంద్రములో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ సభాధ్యక్షతన హర్ ఘర్ తిరంగా అభియాన్ మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత విముక్తి కోసం లక్షలాదిమంది దేశభక్తులు తమ ప్రాణా లను తృణప్రాయంగా బలిదానం చేశారని,ఆనాటి స్వాతంత్ర్య సమర యోధుల వీరోచిత పోరాట స్ఫూర్తిని. రాబోయే తరాలకు అందించటానికి ప్రధాని నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం చేపట్టారని,ప్రతీ ఒక్కరూ తమ తమ ఇళ్ళపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు అని, దీనికి కొనసాగింపుగా బీజేపీ కూడా వివిధ కార్యక్రమాలను చేపట్టింది అని, ఈనెల 10వ తేదీన ప్రతీ మండల కేంద్రములో జాతీయ జెండాను ఆవిష్కరించడం, ప్రతీ ఇంటికి జాతీయ జెండాలు అందించడం వాటిని ఇంటిపై ఎగురవేయడం, ఈనెల 11 నుండి 14 వరకూ మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లోవిద్యార్థులు, ఎన్జీవోలు, యువజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ లు నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల వారు పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా ర్యాలీ జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ ఘటికలు ఉపసర్పంచ్ చిర్ర నాగరాజు యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ యువమోర్చా నాయకులు జక్కుల సందీప్ రాకేష్ శివ నేత్ర సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరులో జరిగిన ఓబీసీ 11వ జాతీయ మహాసభలో మాట్లాడుతున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**బీసీలకు జనాభా దామాషా రిజర్వేషన్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి**



**నర్సంపేట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి) :** కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న జరిగిన అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరైన సభలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించారని తెలిపారు. బీసీ మహాసభలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీనీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టాలని సూచించారు.బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పై పార్లమెంటులో ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ పార్టీనీ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరు లో జరిగిన 11వ ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు వరంగల్ జిల్లా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సంగని మల్లేశ్వర్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్,అరెగంటి నాగరాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, బహుజన నాయకుడు శనిగరపు సుమన్,కంచ కుమారస్వామి కురుమ,చెన్నూరి స్వామి ముదిరాజ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 16.5 క్వింటాల పిడిఎఫ్ బియ్యం పట్టివేత



**దేవరుప్పుల ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):** అక్రమంగా నిలువ చేసిన పిడిఎఫ్ బియ్యాన్ని దేవరుప్పుల మండల పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాల్యా తండా గ్రామంలో కూకట్ల లక్ష్మణ్, భూక్య రామచంద్రు లు నిల్వ ఉంచిన 16.5 క్వింటాల బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, నెలవారీ తనిఖీలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## వసంత కుటుంబానికి డా.కాళీ ప్రసాద్ రావు పరామర్శ..



**పరకాల, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన పస్తం వసంత నాలుగు రోజుల క్రితం పాముకాటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు శనివారం వసంత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వసంత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులోనూ వసంత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, వార్డు కౌన్సిలర్లు కుక్కల విజయ్, ఆకుల శ్రీధర్, లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతిలాల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, వేముల సదారాణి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి



**రఘునాథపల్లి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్, బీసీ రాష్ట్ర నాయకుడు చింతకింది కృష్ణమూర్తి తల్లి చింతకింది మల్లమ్మ మృతి చెందగా, శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్ళి నివాళులర్పించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ మండల అధ్యక్షుడు కొల్లూరు శివకుమార్ గుప్తా, బీసీ రాష్ట్ర నాయకుడు క్రాంతి కుమార్ లతో కూడిన కాంగ్రెస్ బృందం కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ మల్లమ్మ మరణం అత్యంత బాధాకరమని, కృష్ణమూర్తి కుటుంబం ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుసిగంపుల ఆంజనేయులు గౌడ్, బీసీ సెల్ జనగాం జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్పీటీయు టిఎస్ అధ్యక్షులు,కార్యదర్శిలు ఎన్నిక

నిడమనూరు, ఆగష్టు08(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పిఆర్టీయు టిఎస్ నిడమనూరు మండల అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు అధ్యక్షతన పిఆర్టీయు టిఎస్ నిడమనూరులో సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఎన్నికల అధికారులుగా మంచి కంటి మధు, చెన్ను వెంకట్ రెడ్డి లు వ్యవహరించారు. నిడమనూరు మండల అధ్యక్షునిగా పాంపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా పాంపాటి





శ్రీనివాస్ 9వసారి ఏకగ్రీవంగా కావడం విశేషం. మండల ప్రధాన కార్యదర్శిగా నూతనంగా గుండ్లకోట య్యను ఏకగ్రీవంగా ఎన్నుక కావడం జరిగింది. అనంతరం అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పాంపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పెండింగ్లో ఉన్న 6 డి ఏ లు, పిఆర్సి, సిపిఎస్ రద్దు కొరకు 01సెప్టెంబరు2026న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నాయకత్వాన హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లావూరి వెంకన్న , మందా సైదులు,రా గౌతం ,నామినేటి వెంకట్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పింఛను కోసం దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం ఃఇన్చార్జి ఎంపీడీవో



నిడమనూరు,ఆగష్టు 08(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలో చేయూత పింఛన్ల కోసం శనివారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపిడివో ఇమామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు, బోదకాలు, డయాలసిస్ బాధితులు, చేనేత కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు సంబంధిత పత్రాలతో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో ,గ్రామ కార్యదర్శులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వితంతువులు తహాశీల్దార్ నివేదిక సమర్పించాలని తెలిపారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏఈఓలను పాత పద్ధతిలోనే ఇన్-సర్వీస్ బీఎస్సీ కి పంపాలి...!

5శాతం సీట్ల కోటా కొనసాగించాలి

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు వినతి చేసిన జిల్లా ఏఈఓల సంఘం

మిర్యాలగూడ , ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ): రాష్ట్ర సెంట్రల్ ఫోరం సూచనల మేరకు, ఇన్-సర్వీస్ బీఎస్సీ (అగ్రికల్చర్) ప్రవేశాలలో పాత విధానాన్ని కొనసాగిస్తూ ఏఈఓలను సీనియారిటీ ప్రాతిపదికన ఎంపిక చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం ఇన్-సర్వీస్ కోటాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా ఏఈఓల సంఘం ఆధ్వర్యంలో శనివారంశాసనమండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులుమాట్లాడుతూ, జి.ఓ.ఎం.ఎస్. నెం.250/2009 స్ఫూర్తికి అనుగుణంగా డిప్లొమా అర్హత కలిగిన ఏఈఓలకు ఇన్-సర్వీస్ బీఎస్సీ (అగ్రికల్చర్)లో అవకాశాలుకల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల



సీనియర్ ఏఈఓలు అవకాశాలు కోల్పోతుండటంతో జి.ఓ. నెం.250 యొక్క ఉద్దేశ్యందెబ్బతింటోందని,గత విద్యా సంవత్సరంలో 31 మంది ఏఈఓలకు అవకాశం కల్పించగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించడం వల్ల అర్హులైన అనేక మంది ఏఈఓలు నష్టపోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు . అందువల్ల పాత విధానాన్ని కొనసాగించి 5 శాతం ఇన్-సర్వీస్ కోటాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించాలంటూ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను కోరారు.ఈ కార్యక్రమం లో టీఎన్జీవో అనుబంధ సంఘం టి ఎ ఇ ఓ ఎ జిల్లా అధ్యక్షుడు అమరాజు లింగయ్య, జిల్లా కార్యదర్శి మాలావత్ రమేష్, ఏఈఓలు పాల్గొన్నారు.

## పాత ఇనుము వ్యాపారి అదృశ్యం..కేసు నమోదు

మిర్యాలగూడ, ఆగస్టు 08,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం లోని తాళ్లగడ్డకు చెందిన పాత ఇనుము వ్యాపారి బత్తుల సైదారావు (45) అదృశ్యమైనట్లు ఆయన భార్య లక్ష్మి శనివారం వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేసింది. సిఐ ఎం. నాగభూషణరావు తెలిపిన వివరాల



మేరకు సైదారావు ఈనెల 7న ఉదయం సుమారు 08:25 గంటల సమయంలో పనిమీద బయటకు వెళ్తున్నానని తన భార్యకు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు. అప్పటి నుండి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో విచారణ చేసినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సి ఐ తెలిపారు. సైదారావు సుమారు 5 అడుగుల 2 అంగుళాల ఎత్తు కలిగి, చామన ఛాయ రంగులో ఉంటాడని, ఇంటి నుండి వెళ్లేటప్పుడు గ్రే కలర్ షర్ట్ మరియు వైట్-బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. సైదారావు ఆచూకీ తెలిసినవారు, లేదా ఎక్కడైనా అతను కనిపించినట్లయితే వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి ఐ (8712670149) లేదా ఎస్ ఐ (8121370505) నెంబర్లు కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# సీఎం రేవంత్ పర్యటన సాగర్ అభివృద్ధికి ఒక మైలురాయి

- -కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి
- -ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..
- -పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన

నిడమనూరు,ఆగస్టు 8(ప్రజాజ్యోతి)ః తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి నాగార్జున సాగర్ పర్యటన ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాగార్జున సాగర్ సందర్శన సందర్భంగా ప్రత్యేక ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిల ప్రత్యేక చొరవ వల్లే ముఖ్యమంత్రి పర్యటన సాధ్యమైందన్నారు.స్థానిక ఎమ్మెల్యే కృషితో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు,నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో వాక్ బ్రిడ్జి నిర్మాణానికి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే,పైలాన్ కాలనీ,హిల్ కాలనీల లోని పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాలను పరిశీలించామని చెప్పారు.గతంలో మిర్యాలగూడలో జరిగిన సీఎం సభలో ఎమ్మెల్యే చొరవతో నాగార్జునసా



గర్ ప్రాంతంలోని నివాస గృహాలను జీవో 58,59 ద్వారా క్రమబద్ధీకరించి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పట్టణంలో రోడ్ల అభివృద్ధి పనులు కూడా అత్యంత వేగంగా జరుగుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పర్యాటక కేంద్రంగా నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువ ఎమ్మెల్యే నాయకత్వంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఇప్పటికే పర్యాటక రంగం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.రానున్న రోజుల్లో పర్యాటక రంగంలో ఈప్రాంతం మరింత శోభ సంతరించుకోనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి

9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(ప్రజా జ్యోతి): టీబీ రహిత తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న సూచించారు.సూర్యాపేట 9వ వార్డులోని పాత ఫైర్‌స్టేషన్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన టీబీ నిర్ధారణ పరీక్షలు, చిన్నారుల నెలవారీ టీకా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించిన కౌన్సిలర్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు,టీబీ నిర్ధారణ పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.వైద్యుల సూచనల మేరకు



మందులను క్రమం తప్పకుండా వినియోగిస్తూ టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను తల్లిదండ్రులు నిర్ణీత సమయంలో తప్పనిసరిగా వేయించాలని తెలిపారు.సకాలంలో టీకాలు వేయించడం ద్వారా పిల్లలను పలు వ్యాధుల నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు.టీకాలు పిల్లల హక్కు కాగా,వాటిని సకాలంలో వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు.వార్డులోని ప్రతి కుటుంబం ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని,ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు,టీకా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న కోరారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్‌చార్జి ఉపేంద్ర,ఏఎన్ఎం వెంకటరమణ,ఆశా కార్యకర్త గంగ,అంగన్‌వాడీ టీచర్లు పద్మ,విమలమ్మ,వార్డు నాయకులు ఈదుల జానయ్య,వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు..

- రహదారి పనులు ఎక్కడివక్కడే!
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చిత్తడిగా మారిన వెలుగుపల్లి ప్రధాన రహదారి
- నరకయాతన పడుతున్న వాహన దారులు

తుంగతుర్తి, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి వెలుగుపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై అడుగడుగునా గుంతలు, బురద, డ్రైనేజీ నీటి నిల్వలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి



వర్షం కురిసినా రహదారి మొత్తం చిత్తడిగా మారి ప్రయాణం నరకప్రాయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెండు సంవత్సరాల క్రితం(13- 03- 2024) శంకుస్థాపన..పనులు మాత్రం ఎక్కడివక్కడే!**

జాజిరెడ్డిగూడెం నుండి నుంచి మానాపురం తండా వరకు రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు రూ.20 కోట్ల వ్యయంతో రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే మందుల సామెల్



కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. దీంతో రహదారి రూపురేఖలు మారుతాయని, ప్రయాణ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశించారు. అయితే శంకుస్థాపన అనంతరం పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంతో ప్రజల ఆశలు నిరాశగా మారాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు నిలిచిపోయాయని నాయకులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి పనులు పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని చెబుతున్నారు.

**డ్రైనేజీ లేక.. మురుగు నీటితో రహదారి చిత్తడి**

రహదారి దుస్థితికి తోడు డ్రైనేజీ కాలువలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. రహదారి పక్కన ఉన్న నివాస గృహాల నుంచి మురుగు నీరు నిత్యం రోడ్డుపైకి ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతం ఎప్పుడూ బురదమయంగా మారుతోంది. వర్షపు నీటితో పాటు మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో



వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టి మురుగు నీరు రహదారిపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**వాహనదారులకు తప్పని తిప్పలు**

రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు బురదలో జారిపడే ప్రమాదం ఉండగా, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే అంబులెన్స్‌లు, ఇతర వాహనాలకు సైతం ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

**పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని, నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పటి వరకు కనీసం గుంతలను పూడ్చి, బురద, నీటి నిల్వల సమస్యను తొలగించేలా తాత్కాలిక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. శంకుస్థాపన జరిగి ఏడాదిన్నర దాటుతున్నా రహదారి పనులు పూర్తి కాకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వెలుగుపల్లి, తుంగతుర్తి నుంచి వెంపటి మీదుగా రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా వరకు ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# బాధిత వికలాంగుడికి పోలీసుల భరోసా

దాతల సహకారంతో ట్రై సైకిల్ అందజేసిన ఎస్ఐ నరేష్

హుజూర్ నగర్, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి) ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు



హుజూర్‌నగర్ పోలీసులు. పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన ఇందిరాల పిచ్చయ్యకు దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను అందజేసి భరోసా కల్పించారు.పిచ్చయ్య గత నెలలో తన నివాసం బయట ట్రై సైకిల్‌ను పార్కింగ్ చేయగా, గుర్తుతెలియని వ్యక్తి వాహనంతో ఢీకొట్టడంతో అది తీవ్రంగా దెబ్బతిని వినియోగానికి పనికి రాకుండా పోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిచ్చయ్య పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు స్పందించి, అతని దైనందిన అవసరాలకు ట్రై సైకిల్ ఎంతగానో అవసరమని గుర్తించారు. దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను సమకూర్చి శనివారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా పిచ్చయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. దాతల సహకారంతో వికలాంగుడికి ట్రై సైకిల్ అందించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ టూ టౌన్ ఎస్ఐ హనుమాన్ నాయక్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్‌లో వసతులపై "మున్సిపల్ చైర్మన్ ఆరా"

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి): పోచంపల్లిలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న వసతులు, సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేర్‌టేకర్ మంగా ద్వారా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లోని పలు అంశాలను స్వయంగా పరిశీలించి సమస్యలను నమోదు చేసుకున్నారు. అనంతరం చైర్మన్ తడక వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను మెరుగుపరుస్తామని విద్యార్థినుల భద్రతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. హాస్టల్‌లో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.



## పేదలకు ఉచిత వైద్యం అందించడమే కట్రం ఫౌండేషన్ లక్ష్యం.

హెల్త్ చెకప్‌కు అనూహ్య స్పందన.. 130 ఓపీలు

నడిగూడెం, ఆగస్టు8, ప్రజా జ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు







అందించాలనే ఉద్దేశంతో కట్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ చెకప్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి 130 మంది ఓపీలు వచ్చినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. పేదలందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో మెగా హెల్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అన్ని రకాల మందులను ఉచితంగా అందించారు. అలాగే బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర వైద్య పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు.

## ఫోర్జరీ ఎన్‌ఓసిలపై వెంటనే విచారణ జరిపించాలి

**- బై రాపూర్ రవీందర్ గౌడ్**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల డిఐఈఓల వారి ఇళ్లపై ఐటి,ఏసిబీ తనిఖీలు నిర్వహించాలి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా 180 కళాశాలలు హైడ్రా కమిషనర్,ఫైర్ సెఫ్టి కమిషనర్ సంతకాలు ఫోర్జరీ చేసి అనుమతులు పొందిన ఆయా కళాశాలల గుర్తింపును వెంటనే రద్దు చేసి అన్ని కళాశాల యాజమాన్యలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రైవెట్ ఇంటర్మీడియట్ కళాశాల ఫోర్జరీ ద్వారా నిరభ్యంతరధ్రువీకరణ పత్రాలు (ఎన్‌ఓసిల) పొందడమే కాకుండా ఇంటర్ విద్యావ్యవస్థ ప్రమాణాలు దిగజార్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కళాశాలల శనిటేషన్,ట్రాఫిక్ ఎన్‌ఓసిల పై కూడ విచారణ జరిపించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలల అనుమతుల పత్రాలను ఇంటర్ విద్యాశాఖ అధికారులు వెంటనే పరిశీలించాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల అండదండలతోనే సంతకాల ఫోర్జరీ చేసి అనుమతులు పొందరని, హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల డిఐఈఓ లపై విచారణ జరిపించాలని వారి ఇళ్లపై ఐటి ఏసీబీ తనిఖీలు నిర్వహించాలని,పోర్జరికి పాల్పడిన కళాశాలల గుర్తింపు రద్దుతో పాటు సంబంధిత యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమలకు తావులేకుండా అన్ని కళాశాలల అనుమతులు ఎన్‌ఓసి లు గుర్తింపు పత్రాలను అధికారిక వెబ్సైట్ లో వివరాలు తెలుసుకునేల విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవెట్ ఇంటర్మీడియట్ కళాశాలలు ఇంటర్ బోర్డ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోని గుర్తింపు లేని కళాశాలలను సిజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## డోంగ్లి ప్రజాజ్యోతి ఎఫెక్ట్..

**నీటి తొట్టికి మళ్లీ కొత్త రూపు**

డోంగ్లి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో పశువుల నీటి తొట్టి నాచు,పాకురు తో అధ్వానంగా మారిందని గురువారం (ప్రజాజ్యోతి) దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు శనివారం స్పందించారు.పంచాయతీ కార్యదర్శి శశిధర్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది వెంటనే మురికి

ప్రజాజ్యోతి ఎఫెక్ట్



నీటిని తొలగించి,తొట్టిని పూర్తిగా శుభ్రం చేశారు.దీంతో పశువులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు.

## ప్రధాన రహదారిపై గుంతలు.. వాహనదారులు అవస్థలు..

ఎల్లారెడ్డి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి)ఎల్లారెడ్డి మండల పరిధిలోని అడవిలింగల్ బిడ్జి, వెంకటారం నగర్,లక్ష్మాపూర్ కొట్టాల గ్రామం వద్ద కామారెడ్డి - ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతలతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతంలో రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలికంగా మట్టితో పూడ్చివేశారు. అయితే శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతంలో మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంతలుగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే చిన్న, పెద్ద వాహనాలన్నీ గుంతలో పడి నానా అవస్థలు పడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో గుంతలు సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, లారీలు,ఆటోలు, ద్విచక్ర వాహనాలు రోజూ వేలాది





వాహనాలు ఈ రహదారి గుండా కామారెడ్డి, ఎల్లారెడ్డి మధ్య వస్తుపోతుంటాయి. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి, రహదారిని బాగు చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కల్తీ కల్లు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

**- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ హెచ్చరిక**



ఎల్లారెడ్డి, ఆగస్టు -8(ప్రజా జ్యోతి) కల్తీ కల్లు విక్రయిస్తే సహించేది లేదని, నిషేధిత మత్తు పదార్థాలు కలిపినట్లు తేలితే వెంటనే కేసు నమోదు చేసి దుకాణాల లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేస్తామని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ హెచ్చరించారు.శనివారం ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ పరిధిలోని లింగంపేట్ మండలంలోని రాంపూర్, జల్దిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని కల్లు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ క్రమంలో 3 గ్రామాల్లోని మొత్తం 4 కల్లు దుకాణాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న కల్లు శాంపిల్స్ ను సేకరించి పరీక్షల నిమిత్తం నిజామాబాద్ జిల్లా ల్యాబ్ కు పంపినట్లు వెల్లడించారు. ల్యాబ్ రిపోర్టులో కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కేసు నమోదు చేసి, సంబంధిత దుకాణాల లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఎవరూ కల్తీకి పాల్పడవద్దని సూచించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్స్ సురేష్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డోంగ్లి మండలంలో చేనులలో కళకళలాడుతున్న ఖరీఫ్ పంటలు..!



డోంగ్లి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని పలు గ్రామాల్లో లింబూర్ చిన్న టాకీల్లి, పెద్ద టాక్లి, సిర్పూర్,ఖరీఫ్ సాగు పంటలు కళకళ లాడుతున్నాయి. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేక ఆలస్యంగా పంటలు అలికిన రైతులు భారీ వర్షాలతో పంటలకు మేలు చేసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎక్కువగా సోయాబిన్, కంది పంటలు సాగు చేస్తున్నారు. పెసర, మినుము, పత్తి పంట సాగు నామమాత్రంగా సాగులో ఉందని పేర్కొంటున్నారు. కాగా మంజీరా పరివాహక గ్రామాలలో వరి సాగు చేస్తున్నారు.

## కాలబైరవ సన్నిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాల్ రెడ్డి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడుతున్న కాలభైరవ స్వామి ఆలయానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి శనివారం కాలభైరవ స్వామిని దర్శించుకోవడం జరిగింది. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి ఆలయ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, ఆలయ సిబ్బంది. ఆయా గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్, దోకి లచ్చయ్య, హనుమాయల నవీన్, తుమ్మల రమేష్, పి ఆర్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మన్సాన్‌పల్లిలో ముమ్మరంగా సీసీరోడ్ల నిర్మాణం పనులు

**- కొత్త పాలకవర్గం ఏడు నెలల్లో గ్రామం అభివృద్ధి పరుగులు**

**- మారుతున్న గ్రామ రూపురేఖలు**

**- సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**

కొండాపూర్ ప్రజాజ్యోతి మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన కేవలం ఏడు నెలల్లోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో గ్రామ రూపు రేఖలు మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధిపై







ప్రత్యేక దృష్టి సారిస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న రహదారులకు సీసీ రోడ్ల రూపంలో శాశ్వత పరిష్కారం లభిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో బురద, గుంతలతో ఇబ్బందులు పడే



పరిస్థితికి చెక్ పడనుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

**అభివృద్ధికి ప్రాధాన్యత.. మౌలిక వసతులపై దృష్టి**

గ్రామ సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు



ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్వాక్రా మహిళా సంఘం భవనం, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం వంటి పనులు చేపట్టడం పట్ల మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో



పాటు గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. కొత్త పాలకవర్గం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

**సర్పంచ్ పనితీరుపై గ్రామస్తుల హర్షం**

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పనులను వేగవంతం చేస్తున్న సర్పంచ్ చేకూర్త రామచంద్రారెడ్డి పనితీరుపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. రహదారులు, భవనాలు, మౌలిక వసతుల కల్పనతో మన్సాన్‌పల్లి గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని వారు పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని మరింత సుందరంగా, అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉండకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు.

# రోడ్డు అంతా మట్టిమయం

**- బురదమయంగా జిన్నారం--బొంతపల్లి రహదారి**

**- మోరం మట్టి టిప్పర్లతో రోడ్డంతా బురదమయం**

**- చిన్నపాటి వర్షానికే జారుడుగా మారుతున్న రహదారి**

**- రాత్రింబవళ్లు వందలాది మంది కార్మికుల రాకపోకలు**

**- ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు**

జిన్నారం(ప్రజాజ్యోతి) జిన్నారం--బొంతపల్లి ప్రధాన రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు, పారిశ్రామిక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బొంతపల్లి పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమలకు మోరం, మట్టిని తరలించే టిప్పర్లు వందల సంఖ్యలో ఈ రహదారి మీదుగా రాకపోకలు



సాగిస్తున్నాయి. దీంతో టిప్పర్ల టైర్లకు అంటుకున్న మట్టి రోడ్డుపైకి చేరుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా ఆ మట్టి మొత్తం బురదగా మారి రహదారిపై పేరుకుపోతోంది. ఈ మార్గం గుండా బొంతపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో పనిచేసే వందలాది మంది కార్మికులు రాత్రింబవళ్లు రాకపోకలు సాగిస్తుంటారు. కార్మికులతో పాటు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. ప్రస్తుతం రోడ్డుపై బురద పేరుకుపోవడంతో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టిప్పర్లే కారణమా?**

పరిశ్రమలకు మోరం, మట్టిని తరలించే టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్న సమయంలో రోడ్డుపై మట్టి పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ.. నిబంధనలు అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని చెబుతున్నారు.

**ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత?**

రోడ్డుపై బురద కారణంగా ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని, భారీ వాహనాల రాకపోకల మధ్య ప్రమాదాలు జరిగే అవకాశం మరింత పెరుగుతోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రహదారి పరిస్థితిపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.

**అధికారులు స్పందించాలి**

జిన్నారం--బొంతపల్లి రహదారిపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి రహదారిని శుభ్రం చేయాలని వాహనదారులు, కార్మికులు కోరుతున్నారు. పరిశ్రమల నుంచి మోరం, మట్టిని తరలించే టిప్పర్ల రాకపోకలను అధికారులు పర్యవేక్షించాలని, రోడ్డుపై మట్టి పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు ప్రయాణించే ఈ ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# నల్లవాగు ప్రాజెక్టుకు భారీ వరద పోటు

**- 4,260 క్యూసెక్కుల వరద ఉధృతి.. 1,494 అడుగులకు చేరిన నీటిమట్టం**

కల్హే ర్. 8.ఆగస్టు. ప్రజా జ్యోతి ఉమ్మడి. కల్హే ర్ సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి 4,260 క్యూసెక్కుల వరద ప్రవాహం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ మల్లేశం శనివారం ఉదయం వెల్లడించారు.

**పూర్తి స్థాయి దాటి నీటిమట్టం**

ప్రాజెక్టు నీటిమట్టం 1,493 అడుగులు కాగా, ప్రస్తుతం 1,494 అడుగులకు చేరినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు అలుగు ద్వారా దిగువకు 4,139 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా మరో 121 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది.



**దిగువ ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక**

వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో అలుగు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వాగులు, కాలువలు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

# మెదక్ జిల్లా ఎక్సైజ్ దాడిలో పట్టుబడ్డ గంజాయి



**మెదక్( ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో ఎక్సైజ్ డి టి ఎఫ్ బృందం నిర్వహించిన తనిఖీల్లో బీహార్ కు చెందిన శివకుమార్ సాడా వద్ద నుంచి రెండు కిలోల ఎండు గంజాయి 150 గంజాయి చాక్లెట్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య ఆదేశాల మేరకు మెదక్ జిల్లా ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నార్సింగ్ మండల కేంద్రంలో తనిఖీలు చేయగా అక్రమంగా మత్తు పదార్థాలను తరలిస్తున్న వారిని గుర్తించిన అధికారులు శివకుమార్ సాడను అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న గంజాయి మరియు గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ సుమారు లక్ష ఉంటుందని అధికారులు తెలిపారు నిందితుడిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా డీటిఎఫ్ ఇన్స్పెక్టర్ జె గోపాల్ మాట్లాడుతూ గంజాయి విక్రయాలు అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిరంతర నిగా కొనసాగుతుందని తెలిపారు ఈ దాడిలో డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ జె గోపాల్ ఎస్సై బాలయ్య కానిస్టేబుల్ వహీద్ జీవన్ పుండరీకం స్రవంతి పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయానికి విరాళాలు అందజేత

- అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లు
- దుబ్బాక ప్రాంతం అమ్మ దయతో బాగుండాలి
- విరాళాలు అందించిన సిరిపురం గుండేరావు, కిషన్ రావు





**దుబ్బాక ప్రతినిధి , ఆగస్ట్ 08 ( ప్రజా జ్యోతి)** పోచమ్మ తల్లి దయతో దుబ్బాక ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దుబ్బాక పట్టణానికి చెందిన సిరిపురం గుండేరావు , కిషన్ రావులు అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించబోతున్న పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి నూతన ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సిరిపురం గుండె రావు 25 వేల రూపాయలు, సిరిపురం కిషన్ రావు 25 వేల రూపాయలు వారి వంతుగా ఆలయ కమిటీ చైర్మన్, మరియు సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ నరేందర్ మాట్లాడుతూ..... అడగండి అమ్మ కూడా అన్నం పెట్టని ఈ రోజుల్లో దుబ్బాక ప్రాంతంలో పుట్టి పెరిగిన సిరిపురం గుండె రావు, కిషన్ రావులు గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి తమ వంతుగా మొత్తం 50 వేల రూపాయల విరాళం అందజేయడం సంతోషకరంగా ఉ ందన్నారు. వారిపై వారి కుటుంబ సభ్యులపై తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ అంకం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ , పోచమ్మ తల్లి కమిటీ సభ్యులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి, గన్నె బుచ్చిరాజి రెడ్డి , గన్నే భూమి రెడ్డి, పడకంటి రాజు, కిష్టమ్మ గారి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు అమృతం

- ఘనంగా తల్లిపాల వారోత్సవా వేడుకలు
- పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వాలి
- 20వ వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల - సాయి తేజ గౌడ్





**దుబ్బాక, ఆగస్టు 08( ప్రజా జ్యోతి)** శిశువుకు సంపూర్ణ పోషకాహారం ద్వారానే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, దుబ్బాక 20 వ వార్డు కౌన్సిలర్ ఐరేని అఖిల - సాయి తేజ గౌడ్ అన్నారు. శనివారం రోజున ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి సెంటర్లో, దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరం అన్నారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం లభించుతుందన్నారు. తల్లిపాలు శిశువుకు సహజ రక్షణ కోసం కవచంలా పనిచేస్తాయని, తల్లులు అపోహలకు నమ్మకుండా వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగ్ 16 వ వార్డు కౌన్సిలర్ దేవుని రాజు అంగన్వాడీ టీచర్లు , బి ఎల్ ఓ లు , గర్భిణీలు , బాలింతలు చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

# తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి



**సిద్దిపేట,ఆగస్టు 08,(ప్రజాజ్యోతి):** తెలంగాణకు కీలకమైన ఏడు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల రద్దు అంశాన్ని గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం ఎజెండాలో చేర్చడంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు.సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే అంశాలను ఎజెండాలో ఉంచి రాష్ట్ర ప్రభుత్వం జీఆర్ఎంబీ సమావేశానికి హాజరైతే అది తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టినట్టేనని ఆయన అన్నారు.తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణకు ఉపయోగపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల విషయంలో అనిశ్చితి నెలకొనడం ఆందోళనకరమన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతుల సాధనపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.రాష్ట్రంలో సాగునీటి విస్తరణకు ఎత్తిపోతల పథకాలు ఎంతో కీలకమని శ్రీహరి యాదవ్‌అన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టుల పాత్ర కీలకమన్నారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం గట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.జీఆర్ఎంబీ సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని శ్రీహరి యాదవ్ కోరారు. తెలంగాణకు సంబంధించిన ఏడు ప్రాజెక్టుల రద్దు అంశాలను ఎజెండా నుంచి తొలగించేలా కేంద్ర బోర్డుపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.తెలంగాణకు నష్టం కలిగించే ప్రతిపాదనలను ఎజెండాలో ఉంచి సమావేశానికి హాజరుకావద్దు. ఏడు ప్రాజెక్టుల రద్దు అంశాన్ని తొలగించకపోతే జీఆర్ఎంబీ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం బహిష్కరించాలి. రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణలో ఎలాంటి రాజీకి తావుండకూడదని శ్రీహరి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్‌రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య, రేగుల దేవయ్య, సతీష్, రామచంద్ర, రమేష్, బెజ్జంకి బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లలో వెలుగు నింపుతున్న రాజన్న ఫౌండేషన్..

- రాజకీయాలకు అతీతంగా.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాజన్న సేవలు
- కంటి పరీక్ష నుంచి కళ్లద్దాల వరకు.. పేదల కోసం పూర్తి ఉచిత సేవ
- ఉచిత కంటి పరీక్షలు.. ప్రత్యేకంగా తయారు చేసిన అద్దాల పంపిణీ










**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 08 :** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా గత నెలలో వెల్దుర్తి మండల ప్రజల కోసం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం (ఐ క్యాంపు)లో నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా కంటి అద్దాలను తయారు చేయించి, నేడు వెల్దుర్తి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన వైద్య సేవలు పొందలేని పేద, సామాన్య ప్రజలకు అండగా నిలవడమే రాజన్న ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులోనూ నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు రాజన్న ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హనుమన్నగారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, తలారి మల్లేష్, ఆముద ఆంజనేయులు, నరసింహారెడ్డి, కిష్టా గౌడ్, శేఖా గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, రాజన్న ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలే ఉద్యోగాలకు కీలకం

## - ఇందూర్‌లో నూతన విద్యార్థులకు దిశానిర్దేశం








**సిద్ధిపేట అర్బన్, ఆగస్టు 08 ,(ప్రజాజ్యోతి) :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం డిగ్రీకే పరిమితం కాకుండా సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని హెచ్‌ఆర్ మేనేజర్ సంధ్యారెడ్డి సూచించారు.ఇందూర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ద్వారా తమ ప్రతిభను మెరుగుపరుచుకొని మంచి ఉ ద్యోగాలు సాధించాలని తెలిపారు.జేఎన్‌టీయూహెచ్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వినయబాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాలకు మంచి అవకాశాలు ఉ న్నాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందించాలనే లక్ష్యంతో 2001లో ప్రారంభమైన కళాశాల 26 ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక సీఆర్‌టీ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రముఖ బహుళజాతి సంస్థలతో క్యాంపస్ నియామకాలు నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ కోర్సులు, ఆధునిక ప్రయోగశాలలు, లైబ్రరీ, అకడమిక్ విధానాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ శిక్షణపై వివరించారు.ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ పద్మావతి, విభాగాధిపతులు డాక్టర్ రహీం సుల్తానా, అశ్విని కుమార్ మిశ్రా, డాక్టర్ పాండురంగం, కల్పన, యాదలక్ష్మి, పీఆర్వో బొడ్డు రఘు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - నలుమాల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు జాతీయ మాల మహానాడు యువజన విభాగం



**నంగునూరు, ఆగస్టు 8(ప్రజా జ్యోతి):-** రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగే విధంగా ప్రభుత్వం చేపట్టిన రోస్టర్ పాయింట్ల కేటాయింపును తక్షణమే తిరిగి సమీక్షించాలని జాతీయ మాల మహానాడు యువజన విభాగం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును వెంటనే సవరించి మాల సామాజిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలని కోరారు. నంగునూరు మండలం నర్మెటలో శనివారం ఆయన మాట్లాడుతూ, విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఉ ద్దేశించినవని చెప్పారు. వాటి అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం పారదర్శకమైన విధానాన్ని అనుసరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా అవకాశాల్లో రోస్టర్ పాయింట్లకు కీలకమైన ప్రాధాన్యత ఉందని నవీన్ పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తలెత్తే చిన్నపాటి లోపాలు ఆయా సామాజిక వర్గాల అభ్యర్థుల అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత రోస్టర్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన అవకాశాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మాల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో ముందుకు వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి వంటి సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం న్యాయబద్ధంగా అమలు అయ్యేలా సంబంధిత శాఖలు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మాల సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. మాలల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఆ ప్రణాళిక అమలుకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. మాల సామాజిక వర్గ అభివృద్ధి కోసం మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ 750 కోట్ల బడ్జెట్ నిధులు కేటాయిస్తామని చేవెళ్ల డిక్లరేషన్ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సాక్షిగా ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా, వాటికి కార్యరూపం కల్పించి మాలల అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు.మాల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న విద్య, ఉ పాధి, ఆర్థిక, సామాజిక సమస్యలను గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు. మాలల అభివృద్ధికి కేటాయించే నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రోస్టర్ పాయింట్ల అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత వర్గాలతో చర్చించాలని కోరారు. వెంటనే న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు కాపాడే విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదని కోరారు. రోస్టర్ పాయింట్లను సవరించడం, విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయడం, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో ఉప్పల మైసమ్మ బోనాలు





**సిద్దిపేట అర్బన్ , ఆగస్టు 08 , (ప్రజాజ్యోతి):** ఉప్పల మైసమ్మ అమ్మవారి బోనాల జాతరను సిద్దిపేట పట్టణంలోని 6వ వార్డు హనుమాన్‌నగర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. మంగళహారతులు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో పరిసర ప్రాంతం మార్మోగింది. పోతురాజుల విన్యాసాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సాయికుమార్ మాట్లాడుతూ ఉప్పల మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో హనుమాన్‌నగర్‌లోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వార్డు ప్రజలు కలిసికట్టుగా బోనాల పండుగను నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈసారి బోనాల ఉత్సవంలో ఒక్కో ఇంటి నుంచి రెండు బోనాలు సమర్పించడం ప్రత్యేకతగా నిలిచింది. తొలిసారిగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబాల సంక్షేమంతో పాటు వార్డులోని ప్రజలందరికీ సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మహిళలు, భక్తులు ఐక్యతతో పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతను చాటారు.

## ఆత్మీయత.. ఆనందోత్సాహాల నడుమ ఫ్రెషర్స్ డే

- వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో సందడిగా వేడుకలు




**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** కొత్త విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుడుతున్న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్లు, జూనియర్ల మధ్య స్నేహబంధాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా సాగింది.కార్యక్రమానికి కళాశాల సీఈఓ ఎబినేజర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థి దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటిని చేరుకునేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభకు పట్టుదల తోడైతే విజయాలు సొంతమవుతాయని, విద్యతోపాటు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు.వేడుకల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిపి సుమారు 500 మంది పాల్గొని సందడి చేశారు. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వినోదాత్మక ఆటలు, గేయాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జూనియర్ విద్యార్థులను సీనియర్లు ఆత్మీయంగా పలకరిస్తూ కళాశాల కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత వినయ్ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పాస్టర్ శాంతకుమార్, సీనియర్ లెక్చరర్ చల్లమల్ల వెంకటరమణరెడ్డి, వార్డెన్లు రమేష్, శిరీష, అధ్యాపకులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల కేరింతలు, కళా ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది.

## చిల్కానగర్ డివిజన్లో 51 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు

- ఎం ఎం సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్
- మాట ఇచ్చా పని పూర్తి చేయించి చూపించా బన్నాల
- ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పరుగులు పెడుతున్న చిల్కానగర్ అభివృద్ధి బన్నాల





**ఉప్పల్,ఆగస్ట్ 8,(ప్రజాజ్యోతి):** చిల్కానగర్ మార్ల మైసమ్మ ఆలయ పెద్ద మస్జిద్ చుట్టుపక్కల ప్రాంతాలలో 51 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వచ్చేవారం బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్డు పనులను త్వరత గతిన పూర్తి చేయాలని బోనాల పండుగకు అక్కా చెల్లెళ్ల కు బోనం ఎత్తుకొని వెళ్లే సమయాన ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ ని వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ ని ఆదేశించడం జరిగింది, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మిగతా రోడ్లను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని అన్నారు,

చిల్కానగర్ పెద్ద మస్జిద్ అధ్యక్షులు యూసుఫ్ భాయ్ వారి కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్, ఎండీ షఫీ, ఎండీ ఫరీద్ మొదలగువారు ప్రవీణ్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించి నూతన మస్జిద్ నిర్మాణం పూర్తయ్యేలోపు నూతన సీసీ రోడ్డు వేయిస్తా అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారంగా నూతన సీసీ రోడ్డు ని మస్జిద్ నిర్మాణం కంటే ముందే పూర్తి చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవీణ్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించారు,

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్ , మాస శేఖర్, ఇందునూరి రవీందర్ గౌడ్, సకినాల చందు, పెద్ద మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ పేటిందే సేవ చేయడానికి కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 196వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు.ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3200 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా హోప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తానాని హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పరిగి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం

- 99 శాతం పూర్తి.. మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తాం
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి



**పరిగి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ 99 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హత కలిగిన ఓటర్లు వెంటనే ఫారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కుటుంబాలు తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బూత్ స్థాయి శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, రాజపుల్లారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్, కౌన్సిలర్ ఏజాజ్, కో-ఆప్షన్ సభ్యులు అక్బర్, ఎన్రోలర్లు నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడికి పట్టాభిషేకం





- మేకగూడ సింగిల్ విండో చైర్మన్‌గా అంబటి ప్రభాకర్
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డ వ్యక్తికి.. నేడు పార్టీలో దక్కిన బహుమానం
- ఎమ్మెల్యే శంకరన్నకు రుణపడి ఉంటా
- మేకగూడ నూతన సింగిల్ విండో చైర్మన్ అంబటి ప్రభాకర్

**కొత్తూర్ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** ప్రజా నాయకుడు అంబటి ప్రభాకర్ కు నేడు మేకగూడ నూతన సింగిల్ విండో చైర్మన్ గా పట్టాభిషేకం వరించింది.ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి,కార్యకర్త స్థాయి నుండి నేడు సింగిల్ విండో చైర్మన్ స్థానాన్ని అధిరోహించే వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎందరికో ఆదర్శం.దశాబ్దాల కష్టం, మొక్కవోని ధైర్యం,నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే గుణమే ఆయనను ఈరోజు ప్రజా హృదయాలలో నిలిపాయి.క్షేత్రస్థాయిలో రైతుల కష్టసుఖాలను కళ్లారా చూస్తూ పెరిగిన ప్రభాకర్ కు వ్యవసాయం అంటే ప్రాణం. 90వ దశకంలో రైతులందరూ సంప్రదాయ పంటల వైపు మొగ్గు చూపితే, ఆయన మాత్రం పాత పద్ధతులకు భిన్నంగా, తన వారసత్వంగా వచ్చిన పొలంలో సరికొత్త వంగడాలను సాగు చేసి ఎంతో మంది స్థానిక రైతులకు దిక్సూచిగా నిలిచారు. కాలక్రమేణా ఆర్థికంగా నిలదొక్కుకుని, పిల్లల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ అంబటి ప్రభాకర్ మనసంతా సొంత గ్రామం పైనే ఉండేది.చేతిలో ఎలాంటి పదవి లేకపోయిన ఊరిపై మక్కువతో గ్రామాల్లోని వాడవాడలా ఎన్నో చెట్లను నాటించి తన పర్యావరణ ప్రేమని చాటుకున్నారు.ఒక వ్యక్తి మరణిస్తే..చివరి వరకు, చితిలో కూడా తోడు వచ్చేది మనం నాటిన చెట్టే అనే అంబటి ప్రభాకర్ మాటలు ఆయన సామాజిక దృక్పథానికి, జీవిత సత్యానికి నిదర్శనం. ఇలాంటి ఎన్నో నిశ్శబ్ద విప్లవాలు, సామాజిక కార్యక్రమాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి.సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ప్రభాకర్ రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందని ప్రజలే బలంగా ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ ఎస్‌బి పల్లి సర్పంచ్‌గా ఆయన భారీ మద్దతుతో గెలుపొందారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన,తనదైన మార్కు పాలనతో,అభివృద్ధి పథకాలతో ఎస్‌బి పల్లిని మండలం, జిల్లాలోనే అగ్రభాగాన నిలబెట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.

**కష్టకాలంలో వెన్నుచూపని ధైర్యం..:** గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ, అంబటి ప్రభాకర్ ఎన్నడూ అధైర్యపడలేదు.అప్పటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అత్యంత ముఖ్య అనుచరుడిగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీకి సేవలందించారు.అంబటి ప్రభాకర్ పడ్డ దశాబ్దాల కష్టానికి,పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయతకు దక్కిన ఉన్నతమైన గౌరవమే ఈ పిఏసిఎస్ చైర్మన్ పదవి. ఒక సామాన్య కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు ఒక బాధ్యతాయుతమైన చైర్మన్ స్థానాన్ని అధిరోహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రజాసేవకుడు,రైతు బిడ్డ అయిన ప్రభాకర్ ను అధిష్టానం ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు,పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.తన పదవికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డికి, పార్టీ కార్యకర్తలు అందరికి రుణపడి ఉంటా అని నూతన సింగిల్ విండో చైర్మన్ అంబటి ప్రభాకర్ తెలియజేశారు.

## సహకార సంఘాల అభివృద్ధికి సమర్ధవంతంగా పని చేయాలి








- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ తార్య నాయక్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు

**కొత్తూర్ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** సహకార సంఘాల అభివృద్ధికి సమర్ధవంతంగా పని చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నందిగామ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కొత్తూరు తాండ తార్య నాయక్,డైరెక్టర్ కుమ్మరి లక్ష్మయ్యకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి సింగిల్ విండో చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్ సమర్ధవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, రవి గుప్తా,గోవింద్ నాయక్,చిలకమర్రి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## రాగం నాగేందర్ యాదవ్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి కార్పొరేటర్‌గా నిరంతర అభివృద్ధికి కృషి

**శేరిలింగంపల్లి,ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** రాగం వంశంలో వికసించిన పద్మంలా మీకు మీరేసాటి ఎవరు లేరుపోటీ! సామాజిక కార్యకర్తగా చురుకైన రాజకీయవేతగా అంకితభావంతో ముందుకు సాగుతూ రాజకీయంగా ఎన్నో ఉన్నతమైన పదవులను పొంది సమాజమే పరమపదిగా భావించే మీరు మంచి మనసున్న వారుగా అందించిన సేవలు అమోఘము. కళాభిమానులుగా,పేద ప్రజలకు అప్తులుగా అపార దానకర్ణులుగా,బోలా శంకరుణులగా,దైవభక్తికి నిదర్శనలుగా, సామాజిక కార్యకర్తగా చురుకైన పాత్రతో సాగిన మీ ప్రయాణం ఆదర్శప్రాయము.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న మీరు ఎంతటివారినైనా చిరునవ్వుతోనే మెప్పించి, సమర్థతతో సమస్యలు పరిష్కరించే మీ సేవలు అనిర్వచనీయం. దైవభక్తితో,ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగిన మీరు కుల మతాలకు అతీతంగా ఆలయాలు. చర్చిలు, మసీదుల నిర్మాణాలకు సహకారం అందించి మీ భక్తిని చాటుకున్నారు. విద్యాదానం మహాదానం అన్న స్ఫూర్తితో ఎందరో నిరుపేద విద్యార్థులకు మీరందించిన సహకారం చరిత్రలో సుస్థిరం. సొంతలాభం కొంతమానుకొని పొరుగువారికి తోడ్పడవోయ్ అన్ననానుడి నిదర్శనానికి నిలువెత్తు సాక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించారు. నిరుపేదల నివాసం ఉండే ప్రాంతాలలో సొంత ఖర్చులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి అభ్యున్నతికి అండగా నిలబడి ఆత్మ బంధువులయ్యారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తికి నిలుపుటద్దములా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మీరు ఎందరో అనారోగ్యాలను ఆరోగ్య వంతుల య్యేందుకు చేసిన కృషి ఆరోగ్యదాయకం. అనునిత్యం మంచిని ఆస్వాదించే మీరు వైద్య శిబిరాల ద్వారా నిరుపేద రోగులకు ఉచితంగా మందులు అందజేసి ఎందరో నిర్భాగ్యులను అండగా నిలిచి ఆరోగ్యవంతులను ఆరోగ్య భాగ్యవంతులను చేయడం మాకు స్ఫూర్తిదాయకం. అనాథలను సైతం చేరదీసి మేమున్నామంటూ సేవలందించి అండగా నిలిచారు. వారి అభివృద్ధికి మీరు చేసిన కృషి ఎందరికో ప్రోత్సాహకారము. శేరిలింగంపల్లి కార్పొరేటర్ గా రెండు పర్యాయాలు విజయం సాధించి ప్రజలకు సేవలు అందించి, అందిస్తున్న తీరు అభినందనీయం.మీరు భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, నిండునూరేళ్లుగా కలకాలం వర్ధిల్లుతూ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి నిరుపేదలకు సేవలందిస్తూ, ఆదర్శప్రాయులుగా నిలిచిన తమరికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

## క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ




**హైదరాబాద్, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్, పాతబస్తీ అధ్యక్షుడు ఉత్తం కొఠారి ఆధ్వర్యంలో పాతబస్తీలోని గీతా హై స్కూల్ గ్రౌండ్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ హాజరై స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు జాతీయ జెండాలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తర్ షరీఫ్, డి.ఆర్.ప్రభాకర్ రావు, వెంకట్, రమాదేవి, రమణ, గోవింద్, గజేంద్ర సింగ్, పి.సిద్దేశ్వర ముదిరాజ్, జి.వేణుగోపాల్, మహమ్మద్ షాహిద్ అలీ, ఆర్.కిరణ్ కుమార్, జావిద్ అలీ పాల్గొన్నారు.

## దోస్త్ రిజిస్ట్రేషన్లు ఈనెల 11వ వరకు

- డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు సువర్ణావకాశం
- కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 8 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు 'స్పెషల్ డ్రైవ్ ఫేజ్' దోస్త్ రిజిస్ట్రేషన్లు ఈనెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆన్లైన్లో చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక తెలియజేశారు. ఇంతవరకు డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందని విద్యార్థులకు ప్రభుత్వం మరో సువర్ణావకాశాన్ని కల్పించిందని విద్యార్థులు దానిని వినియోగించుకోవాలని కోరారు. ఇబ్రహీంపట్నం కళాశాలకు మొదటి ప్రాధాన్యత (దోస్త్ కోడ్ 12038) వెబ్ ఆప్షన్ ఈ నెల 12 వరకు ఇవ్వొచ్చని తెలిపారు. ఈ కళాశాలలో బి.ఎ., బీ.కాం.(కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ,(లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్స్, డైరీ మరియు క్రాప్ ప్రొడక్షన్) కోర్సులు ఉన్నాయని,ఈ సంవత్సరం కొత్తగా బీ.కాం.(ఫైనాన్స్) కోర్సును ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. డిగ్రీ కళాశాల నూతన భవనంలోనే అడ్మిషన్ ప్రక్రియ జరుగుచున్నందున విద్యార్థులు ఇక్కడే సంప్రదించాలని కోరారు.

## హెచ్ఎంటి నగర్, నాచారం డివిజన్ల అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష



**ఉప్పల్,ఆగస్ట్ 8,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటి నగర్, నాచారం డివిజన్లలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ జోన్ ఎస్.ఈ. రమేష్ బాబుతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**మంజూరైన అభివృద్ధి పనుల వివరాలు:** 1. రూ.3.70 కోట్ల వ్యయంతో సాయిబాబా గుడి, రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ సిల్ట్ చాంబర్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం.

2. రూ.65 లక్షల వ్యయంతో భవాని నగర్ మెయిన్ రోడ్డులో ఆంజనేయ స్వామి గుడి నుండి పెద్దనాల వరకు 600 మి.మీ. వ్యాసం గల డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.

3. రూ.40 లక్షల వ్యయంతో ఎరుకల బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ఎరుకల బస్తీ నుండి పెద్దనాల వరకు 450 మి.మీ. వ్యాసం గల డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.

4. రూ.15 లక్షల వ్యయంతో సరస్వతీ నగర్ పార్కు మరియు సెయింట్ పీటర్స్ స్కూల్ పక్కన ఉన్న పార్కు స్థలంలో రెండు ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు. 5. రూ.15 లక్షల వ్యయంతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశానవాటికలో పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తి. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్‌లోని మినీ ట్యాంక్ వద్ద పండుగ సాయన్న జయంతి వేడుకలు

ముఖ్యఅతిథి మాజీ శాసనసభ్యులు
ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,ఆగస్టు8,(ప్రజాజ్యోతి):** తెలంగాణ బంధుక్ ప్రజావీరుడు పాలమూరు ముద్దుబిడ్డ, పండుగ సాయన్న జయంతిని రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న. కలలు కన్నా రాజ్యాధికారాన్ని బీసీలు సాధించాలని, ఆయన పోరాటం కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం జరిగిన పోరాటమని పేర్కొన్నారు. ఆనాటి నిజాం నిరంకుశ పాలనను ప్రశ్నిస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని, అంతేకాకుండా ఆయన కన్నా కలలు నిజం చేయవలసిన సమయము ఆసన్నమైనదని, బహుజనులు అందరూ ఏకమైతే రాజ్యాధికారం సాధించవచ్చునని పేర్కొనడం జరిగింది. పండుగ సాయన్న ఆనాడు భూస్వాములను దోచుకొని ఆ సొమ్మును పేద ప్రజలకు పంచాడని, నేటి యువత పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలని ఈ కార్యక్రమంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొంపల్లి ఉపేందర్, పీసరి శంకర్, సురేష్, లింగం, ప్రవీణ్ కుమార్, మనోజ్ కుమార్, దినేష్, నరేందర్, శ్రీనివాస్, కృష్ణ, ధర్మేందర్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బిజెపి నాయకులు మహంకాళి లక్ష్మణ్, గోపాల్ గౌడ్, ఇటికాల ఇటికాల వెంకటేశం, జగన్ యాదవ్ తాళ్ల బాలకృష్ణ, రేవూరి నరసింహా, ఉపేందర్ యాదవ్, మైసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్ సురేష్, పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవన్‌రెడ్డి

ఎండపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి
మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కల్వాల గంగాధర్‌రావు తల్లి కల్వాల సత్యవతి (94) ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



శుక్రవారం గుల్లకోటకు వెళ్లి సత్యవతి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్‌రెడ్డి, గుండాటి జితేందర్‌రెడ్డి, ఎండీ రియాజ్, మహిపాల్‌రెడ్డి, చుక్క శంకర్ రావు, పడిదం నారాయణ, జల్లెల్ల కనకయ్య, పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజు, భూసారపు రమేష్, గోనె మల్లేశం, నవీన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు

కోరుట్ల, ఆగస్టు 8 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ






సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. బోనాల పండుగ ప్రాముఖ్యతతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.బోనాల వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకట నారాయణ, డైరెక్టర్ శ్రీకాంత్, డీన్ రామదాసు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుడికి కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద పరిహారం పంపిణీ

ఎల్లారెడ్డిపేట జూలై 8( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనమేని రాజు ఆటో ప్రమాదంలో మరణించగా శనివారం రోజు వారి కుటుంబానికి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆటో డ్రైవర్లకు కట్టిన ప్రమాద బీమా పరిహారాన్ని నేడు బిఆర్ఎస్ కార్యకర్తలు ఆటో కార్మిక గౌరవాధ్యక్షుడు బొల్లి



రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వరస కృష్ణారి బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి రాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



గంభీరావుపేట ఆగస్టు 8 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల ప్రజలకు శనివారం తహసిల్దార్ మారుతి రెడ్డి పత్రిక ప్రకటనలోఎగువ మానేరు పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుండి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగు వైపు ఎవరు వెళ్ళకూడదు మరియు వాగు పరిసరాలలో ఎటువంటి పశువులను అవుతలి గట్టుకు మేతకు తీసుకువెళ్లడం గానీ కట్టివేయడం గానీ కూడా చేయకూడదని రైతులకు మరియు మేకలు గొర్రెల కాపర్లు కూడా వాగు వైపు మేతకు వెళ్ళకూడదు అని తహశీల్దార్ తెలిపారు.

# ఎరువుల దందా.. రైతులకు దగా?

- డీఏపీ కావాలంటే 'అదనపు' కొనుగోలు చేయాలట ?
- ప్రభుత్వ ధరలకు తూట్లు, రైతుల నుండి అదనపు వసూళ్లు,?
- తనిఖీలు చేయాలని కోరుతున్న రైతులు,

ఎండపల్లి, ఆగస్ట్ 8, ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రైతుల అవసరమే వ్యాపారులకు అవకాశంగా మారిందా?ఎరువుల దుకాణాల్లో అక్రమ వసూళ్లకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా ఎరువులు విక్రయిస్తూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని రైతులు వాపోతున్నారు. మండలంలోని రైతులు యూరియా వస్తా బుక్ చేసుకుని షాప్ కి వెళ్ళగా అన్నీ కలుపుకొని సుమారుగా 266 రూపాయలకు ఒక యూరియా బస్తా రైతుకు ఇవ్వాల్సి ఉండగా ,300 ఒక్కో బస్తాకు అదనంగా 24 రూపాయలు వసూలు చేస్తున్నారనీ , రైతులు వాపోతున్నారు, ముఖ్యంగా డీఏపీ




కోసం వెళ్లిన రైతులకు మరో ఇతర వ్యవసాయ ఉత్పత్తిని తప్పనిసరిగా అంటగడుతున్నారని ,డీఏపీ కావాలంటే అదనంగా మరో వస్తువు కొనాల్సిందే నంటూ కొందరు వ్యాపారులు షరతులు పెడుతున్నారని ఇటీవల జరిగిన మండల అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఓ సర్పంచ్ బాహాటంగా చెప్పడంతో స్థానికులు సైతం అవక్కవుతున్నారు,పంట పెట్టుబడులతో ఇప్పటికే సతమతమవుతున్న రైతులపై ఈ అదనపు కొనుగోలు భారం మరింత మోపుతోంది. ఎరువుల విక్రయాలపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ఎరువుల దుకాణాలపై నామమాత్రపు తనిఖీలు కాకుండా,ఆకస్మిక తనిఖీలు చేపట్టి.అధిక ధరలు, బలవంతపు విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు,

## ఘనంగా పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

### విద్యార్థుల భవిష్యత్తుకు ఐఐటీ ఫౌండేషన్ కీలకం

కొడిమ్యాల, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హైస్కూల్ ఆధ్వర్యంలో బృందావనం రిసార్ట్స్‌లో పేరెంట్స్



ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జగిత్యాల అరుణి హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్



నరేష్ మాట్లాడుతూ పిల్లల ఆహారంలో పోషకాలు, ప్రోటీన్లు ఉండేలా చూడాలని, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. డిహెచ్ఏ ఉన్న ఆహారం తీసుకోవాలని, మొబైల్ అధిక వినియోగం, సీజనల్ వ్యాధులపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
స్పెక్ట్రోపి సిఈఓ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ విజయానికి బలమైన విద్యా పునాది ఎంతో అవసరమన్నారు. చిన్న వయస్సు నుంచే ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందించడం ద్వారా గణితం, సైన్స్ వంటి ప్రాథమిక సబ్జెక్టులపై లోతైన అవగాహన, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యం పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్తులో జెఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఐఐటి ఫౌండేషన్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఐఐటీ లక్ష్యంగా పెట్టుకునే విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే సరైన మార్గదర్శకత్వం, నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బొడ్ల సతీష్,ప్రిన్సిపాల్ అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 55 మంది సామర్థ్యం ఉన్న బస్సులో 150 మంది తరలింపు

### మహిళల భద్రతతో చెలగాటం ఆడొద్దు – అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి

### ఆవునూర్‌లో బస్సును అడ్డుకున్న అఖిలపక్ష నాయకులు

ముస్తాబాద్, ఆగస్టు 8:( ప్రజా జ్యోతి):
మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను ఒకే బస్సులో తరలించడాన్ని నిరసిస్తూ ఆవునూర్ గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు బస్సును అడ్డుకుని హెచ్చరించారు.
ఆవునూర్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అప్పిరియాల్ పార్క్‌లో పనిచేసే మహిళలను ముస్తాబాద్, నామాపూర్, గూడెం, ఆవునూర్, తుర్కపల్లి గ్రామాల నుంచి బస్సులో తరలిస్తున్నారని తెలిపారు. బస్సులో 55 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించే సామర్థ్యం ఉండగా సుమారు 150 మందిని ఒకే బస్సులో తరలించడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.
ఇలా అధిక సంఖ్యలో మహిళలను ఒకే బస్సులో తరలించడం వారి ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,




భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని బస్సు యాజమాన్యాన్ని హెచ్చరించారు. మహిళల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సులను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ప్రయాణికులను తరలిస్తే మరోసారి అడ్డుకుంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి, దాసరి విశ్వనాథ్, కుమ్మరి అంజయ్య, కనమెని శ్రీనివాస్ రెడ్డి, బోయిని రవి, పిట్ల రాజు, నక్కదాసరి దేవరాజు, నక్కల సుధాకర్ రెడ్డి, నక్కల మస్కట్ మల్లారెడ్డి, పిట్ల చంద్రయ్య, నరేష్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా...

సుల్తానాబాద్, ఆగస్టు 8:(ప్రజా జ్యోతి ) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహన్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-6 బాలుర స్టాండింగ్ లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి మోహన్‌రావు పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన మోహన్‌రావును పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, సాధనతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి



పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోహన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మోహన్‌రావుకు శిక్షణ అందించిన కోచ్ సత్యనారాయణను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థి విజయానికి కృషి చేసిన కోచ్ సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

,కరీంనగర్ టౌన్, ఆగస్టు 8( ప్రజాజ్యోతి )
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను కరీంనగర్ జ్యోతినగర్‌లోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వేషధారణలో, పోతురాజు వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థులు డప్పు



చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా జ్యోతినగర్‌లోని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు.
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్ రావు,మాజీ కార్పొరేటర్ గందె మాధవి, ఎస్ఆర్ పాఠశాలల డీజీఎం సచిన్,ప్రిన్సిపాల్ నాగప్రణవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

కరీంనగర్ టౌన్ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి )
హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్‌లో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. పోతరాజుల వేషధారణ, శివశక్తుల నృత్యాలు, డప్పుచప్పుళ్లు, తెలంగాణ జానపద పాటలు, నృత్యాలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసి, డప్పుచప్పుళ్ల నడుమ అమ్మవారికి సమర్పించారు. విద్యార్థుల ఉత్సాహభరిత






ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి . సురేందర్ రెడ్డి, హాజరై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. ఈ సందర్భంగా వారు బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను వివరించారు. బోనాల వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సహకారంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా బోనాల సంబరాలు

కరీంనగర్ టౌన్ ఆగస్టు 8( ప్రజా జ్యోతి )
స్థానిక భగత్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్‌లో ఆషాడ మాస బోనాల సంబరాలు అంబరాన్ని తాకేలా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలతో హోరెత్తించారు. పోతరాజుల వేషధారణ, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



డప్పు చప్పుళ్ల నడుమ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సొగాని మాట్లాడుతూ, తెలంగాణలో ప్రత్యేకంగా జరుపుకునే బోనాల పండుగ మన రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకని, ప్రజలందరూ ఐకమత్యంగా జరుపుకునే జనజాతరని అన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ పాఠశాలలో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆదిదేవతల కరుణాకటాక్షాలతో విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్, ఏవో తుంగాని సంపత్‌తో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేటి ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయండి

### - సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, ఆగస్టు 08(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండల కేంద్రంలోని తూము ప్రకాష్ భవన్ విలేకరుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... ఈ నెల 9న బోనకల్ మండలంలోని మోటమర్రి, రాయన్నపేట, కలకోట, బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. బ్రాహ్మణపల్లిలో మధ్యాహ్న భోజన విరామం అనంతరం యాత్ర రాపల్లి వరకు సాగుతుందని చెప్పారు. ఆగస్టు 13న ఖమ్మం నగరంలో పాదయాత్రతో పాటు ముగింపు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు కొంగర భాస్కరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, డిహెచ్పిఎస్ మండల కన్వీనర్ కాకాటి కరుణాకర్, చిరునోముల సిపిఐ గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

### గుమ్మస్తాలు, హమాలీలకు

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- గుమస్తాల సంఘం మండల అధ్యక్షులు మల్లెబోయిన శేఖర్
- ఈనెల 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు



**బోనకల్, ఆగస్టు 8(ప్రజా జ్యోతి):** గుమస్తాలు, హమాలీలు కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని గుమస్తాల సంఘం మండల అధ్యక్షుడు మల్లెబోయిన శేఖర్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 10 న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెరిగిన ధరలకు అనుగుణంగా గుమస్తాలకు హమాలీలకు తగిన వేతనం అమలు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా నగర ఆసుపత్రుల వరకు ప్రభుత్వ ఆరోగ్య సేవలకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వ రంగ సహకార రంగంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, గుమస్తాలు, హమాలీలు బంక శాంసంగ్, ఆలేటి చంద్రయ్య, పరసబోయిన వీరన్న ,తాటి సైదులు, బొబ్బిళ్ళ వీరస్వామి కోలా రాంబాబు, వేమా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మరచిన పంచాయతీ

### - సొంత ఖర్చులతో పారిశుద్ధ పనులు చేయించుకుంటున్న గ్రామస్తులు

**చింతకాని ఆగస్టు 08ప్రజాజ్యోతి :**చిన్న మండవ గ్రామంలో పాశుద్యం పనులు పక్కదారి పట్టాయి గ్రామ సభల్లో మరియు పలుమార్లు నేరుగా కలిసి తమ ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచండి అని ఎన్నిసార్లు విన్నవించుకున్న పెడచెవి పెట్టి చూస్తున్న పంచాయతీ పాలకవర్గం అనే గ్రామస్తులు వాపోతున్నారు. చిన్న మండవ టు పోలంపల్లి వెళ్లే దారిలో పర్చగాని కృష్ణ ఇంటి వద్ద మురికి నీరు వర్షాకాలం మొదలైన కాలం నుంచి ఉంటున్నాయని, వాటి వల్ల దోమలు మరియు చీడపురుగులు దాన్లోకి చేరి విష జ్వరాలు,మొదలగు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పలుమార్లు వారు గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామసభల్లోన నేరుగాను తెలియపరచగా వారు





ఇంతవరకు చర్యలు తీసుకోకుండా ఉండటంపై పంచాయతీ పాలకవర్గంపై విసుకు చెందే ఉన్నారు. తమ సొంత ఖర్చులతోటి వర్షాకాలంలో నిలిచిన నీరు చెరును తలపిస్తున్న విధంగా ఉంది దాన్లో అనేక రకాల ఈగలు దోమలు విషపూరిత జీవులు చేరి ప్రమాదకరంగా ఉన్నాయని దాని చుట్టూ పెరిగిన చెత్త పిచ్చి చెట్లు గడ్డి చెట్లు వంటి నీ జెసిబి సహాయంతో పంచాయతీ పాలకవర్గం చేయవలసిన పనులు కూడా వారే చేయించుకుంటున్నారు. అసలు జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం వర్షాకాలం వచ్చిన వెంటే గ్రామంలో ఎక్కడ కూడా మురికినీరు నిల్వ ఉండకుండా, చెడు దోమలు పురుగులు ఈగల వంటివి చేరకుండా చెత్త పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నా సరే వాటిని పట్టించుకోకుండా మేమేం చేసిన అడిగే వారు లేరనే ఆలోచనతో చిన్న మండవ గ్రామ పాలకవర్గం వివరిస్తున్న తీరుపై ఉన్నతాధికాదు స్పందించాలని కోరుకుంటున్నాం.

## మాచినేని కృష్ణయ్యను పరామర్శించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి ఆగస్ట్08(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన,తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అత్యంత ఆప్తుడు మాచినేని కృష్ణయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న మంత్రి తుమ్మల, శనివారం హాస్పిటల్ కి వెళ్లి ఆయన ఆరోగ్య స్థితి, గతులపై తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు తెలియజేశారు. ఆరోగ్య విషయమై జాగ్రత్తగా ఉండాలని కృష్ణయ్యకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.



## శతాధిక వృద్ధురాలి మృతి: మాజీ ఎంపీ నామ సంతాపం

### భౌతికాయానికి నివాళ్ళు అర్పించిన మనీషాలక్ష్మీ

**కారేపల్లి, ఆగస్టు 08, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని చిన్న కట్టుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,జిల్లా దిశ కమిటీ మాజీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్ నాయనమ్మ లకావత్ అంజి (101) శనివారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు లకావత్ లక్ష్మణ్ ను ఫోన్ లో పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకురాలు బానోత్ మనీషాలక్ష్మీ చిన్న కట్టుగూడెం గ్రామానికి చేరుకుని అంజి భౌతికాయానికి పూలమాలతో ఘన నివాళ్లు అర్పించారు. మనీషా లక్ష్మీ వెంట మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాత వెంకన్న, డొంకన రవీందర్, మాజీ సర్పంచ్ జర్పుల హచ్చు, జంకిలాల్, బర్మావత్ కోటి, మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.




## యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జీల పై చైతన్య సదస్సు

**నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామం పంచాయతీ పరిధిలో శనివారం మంగాపురం తండా గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జి వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రముఖ విద్యుత్ శాఖ ఇంజనీర్ పవర్ కోటేశ్వరరావు వివరించారు. ప్రజలకు చైతన్యం సదస్సు లో మాట్లాడారు. గతంలో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే ఎన్నో రకాల ఇబ్బందులు పాలు అయ్యేవారు కొన్ని కొన్ని సందర్భాలలో ఒక్కొక్క కనెక్షన్ కి వేలల్లో నీ ప్రత్యేక సందర్భాలలో లక్షలలో ఖర్చు పెట్టేవారు ఇలాంటి ఇబ్బందులు నుండి ప్రజలకు మరీ ముఖ్యంగా పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి ఇబ్బంది కలగకుండా ఉండాలని ఉద్దేశంతోనే ప్రస్తుత ప్రభుత్వము విద్యుత్ యాజమాన్యంతో పరిశీలించి చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన మరియు సులభతరంగా విద్యుత్ కనెక్షన్ పొందే విధంగా ఉండాలని ఉద్దేశంతోనే ఇప్పుడు కొత్త విధానం ద్వారా అంటే యూనిఫాం సర్వీస్ లైన్ చార్జెస్ పద్ధతిలో ఎవరికైనా విద్యుత్ కనెక్షన్ కావాలంటే ఉదాహరణకు గృహవసరాలకు , కమర్షియల్ , వ్యవసాయ కనెక్షన్ కొరకు మరియు ఏ విధమైన కనెక్షన్ కావాలన్నా యూనిఫాం సర్వీస్ లైన్ పద్ధతిలో అమౌంట్ చేరిస్తే సరిపోతుందన్నారు. అసలు యూనిఫామ్ సర్వీస్ లైవ్ చార్జెస్ అంటే ఏమిటి. ఈ పద్ధతిలో గతంలో లాగా అన్ని రకాల అంటే సెక్యూరిటీ డిపాజిట్ విద్యుత్ సర్వీస్ కనెక్షన్ చార్జెస్ ఇంత వరకు వరకు కామన్, ప్పుడు కేవలం డెవలప్మెంట్ చార్జెస్ కు బదులుగా ఈ విధానాన్ని అమలులోకి తేవడం జరిగినది అంటే కిలో వాట్ ప్రాతిపదికన ఈ చార్జెస్ లెక్క కడతారు , జ్ఞానం గురించి క్షేత్రస్థాయిలో వినియోగదారుడు కి అర్థమయ్యే విధంగా వివరించడానికి చేసే ప్రయత్నం అన్నారు. ఉదాహరణకు ఉరవసరాలకు విద్యుత్ కనెక్షన్ కావాలని ఎవరు అప్లై చేసినా వారికి వారు గృహం కడుతున్న దగ్గరికి విద్యుత్ అధికారులు కనెక్షన్ వారి సొంత ఖర్చులతో ఇవ్వాలి అంటే ఒక కిలోమీటర్ దూరం వరకు అంటే రమారమీగా దాదాపు 20 పోల్స్ కు పైచిలుకు దూరం వరకు విద్యుత్ సంస్థ వారే సొంత ఖర్చులతో లైన్ ఏర్పాటు చేయాలి



కేవలం సర్వీస్ కనెక్షన్ కొరకు మీటర్ బాక్స్ తో పాటు ఫోన్ దగ్గర నుండి మీటర్ వరకు సర్వీస్ వైరు విద్యుత్ వినియోగదారుడు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఉదాహరణకు వ్యవసాయానికి కనెక్షన్ కావాలంటే మేము అంటే విద్యుత్ శాఖ వారు ఇవ్వము లేదు ఇప్పుడు కాదు అవకాశం లేదు అనే వాదన వాడవద్దు యూనిఫాం సర్వీస్ లైన్ సిస్టం ప్రకారంగా ఎవరైతే విద్యుత్ కనెక్షన్ కు దరఖాస్తు చేస్తారో అతనికి తప్పకుండా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ వారు అవసరమైతే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంచాలి ఒకవేళ దగ్గరలో ట్రాన్స్ఫార్మర్ లేకపోతే ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖ వారి ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. ఇలాంటి సదుపాయాలు ఎన్నో ఈ సిస్టం ద్వారా ఉన్నాయి కావున విద్యుత్ వినియోగదారులు గతంలో లాగా ఇబ్బందులు పాలు కాకుండా మీరు విద్యుత్ కనెక్షన్ కొరకు ఇప్పుడు ఉన్న యూనిఫాం సర్వీస్ లైన్ చార్జెస్ పద్ధతి ద్వారా విద్యుత్తు కనెక్షన్ కొరకు అప్లై చేయగలరని నూతనంగా విద్యుత్ కనెక్షన్ కోరేవారికి తెలియజేయడమైనది. ఈ యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జ్ కేటగిరి ప్రకారం క్రింది విధముగా చెల్లించాల్సి ఉంటుంది. గృహ అవసరాలకు అయితే: ఒక కిలో వాట్ వరకు కేవలం 500 రూపాయలు, ఒక కిలో వాట్ నుండి 5ని వరకు 2900 రూపాయలు, 5 నుండి 20 కిలో వాట్ కంటే ఎక్కువ ఉన్నప్పుడు 2009 మందులు మరియు ఒక్కొక్క కిలోవాటికి 1500 రూపాయలు చెల్లించాలి, అదేవిధంగా 20 కిలో వాట్ పై చురుకు ఉన్న వారికి ప్రతి ఒక్క కిలోవాటికి పదివేల రూపాయల చొప్పున చెల్లించాలి. కమర్షియల్ కనెక్షన్ కొరకు అయితే ఒక కిలో వాట్ వరకు వెయ్యి రూపాయలు అదేవిధంగా ఒకటి 1 ఎష నుండి 5 నివ వరకు వెయ్యి రూపాయలు మరియు ఒక్కొక్క కిలోవాటికి 1200 రూపాయలు, అదేవిధంగా 5 నుండి 20 కిలో వరకు 5800 మరియు ఒక్కొక్క కిలవాటుకు 2000 చొప్పున చెల్లించాలి, 20 కిలో వాట్ కంటే ఎక్కువ లోడ్ ఉన్న దగ్గర ప్రతి ఒక్క కిలోవాటికి 10000 చొప్పున చెల్లించాలి. ఇదే పద్ధతి ద్వారా వ్యవసాయానికి కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది అంటే సర్వీస్ లైన్ ఛార్జెస్ ప్రకారంగా లెక్క చెల్లించినట్లయితే విద్యుత్ కనెక్షన్ శాఖ వారి రైతులకు ఇబ్బంది కలగకుండా కనెక్షన్ ఇవ్వవలెను. ఇదే విధానం ఇండస్ట్రియల్ కి అంటే కేటగిరీ త్రీ మరియు కాటేజ్ ఇండస్ట్రీస్ కు మిగతా అన్ని రకాల కనెక్షన్ ఇవ్వటానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ప్రస్తుత విద్యుత్ యాజమాన్య వారు తీక్షణంగా ఆలోచించి మరియు ప్రభుత్వం వారి సహకారంతో ఈ విధానాన్ని రైతులకు మరియు పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి అత్యధికంగా ఉపయోగపడే విధంగా ఈ సిష్టాన్ని అమలులోకి తేవడం జరిగింది. కావున ఈ విధానాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేయడమైనది. ఒకవేళ దీనిపై ఎవరికైనా ఎటువంటి అనుమానాలు వ్యక్తం అయితే ముందుగా మీ సమీప విద్యుత్ అధికారులను అడగండి వారు మీకు సరి అయిన సమాధానం ఇవ్వలేని పక్షంలో నేను అనగా పవర్ కోటేశ్వరరావు సెల్ నెంబర్ 9494445616 కు కాల్ చేయగలరు తప్పకుండా నేను మీకు సహకరిస్తారని తెలిపారు. ఈ విధానం అమలు గురించి విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు సిఎండి స్థాయి అధికారులు ఎంతో పట్టుదలతో మరియు క్షేత్రస్థాయిలో ఈ విధి విధానం అమలు గురించి తీక్షణంగా ఆలోచిస్తూ అటు ఉద్యోగస్తులకు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న వినియోగదారులకు అర్థమయ్యే విధంగా వారి ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు కావున విద్యుత్ యాజమాన్యం లో గల ఉన్నత సాయి అధికారులకు, ఒక విద్యుత్ వినియోగదారుడిగా మరియు యావత్ వినియోగదారుల తరపున మరొక్కసారి అభినందనలు తెలియజేస్తున్నాను.

### వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా

## పంటల సాగు ప్రణాళిక అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 8,(ప్రజాజ్యోతి)** వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. వరి సాగును తగ్గించి తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులను ప్రోత్సహించాలని, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతుల ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించిన నీటిపారుదల సలహా సంసిద్ధత సమావేశంలో జిల్లాలోని నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, చెరువులు, మధ్యతరహా ప్రాజెక్టుల నీటి నిల్వలు, వర్షపాతం పరిస్థితి, పంటల సాగు విస్తీర్ణం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, రాబోయే రోజుల్లో నీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. తాగునీటి అవసరాలకు భంగం కలగకుండా సాగునీటి వినియోగంలో శాఖల మధ్య సమన్వయం పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 2,384 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, 598 చెరువులు 0--25 శాతం, 965 చెరువులు 25--50 శాతం, 587 చెరువులు 50--75 శాతం, 207 చెరువులు 75--100 శాతం నీటితో నిండాయి. మరో 27 చెరువులు పూర్తి స్థాయిలో నిండి మిగులు నీటితో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 209 చెరువులకు గాను 13 చెరువులు 0--25 శాతం, 129 చెరువులు 25--50 శాతం, 72 చెరువులు 50--75 శాతం, 6 చెరువులు 75--100 శాతం నీటితో నిండగా, 2 చెరువులు పూర్తి స్థాయిలో నిండి మిగులు నీటితో ఉన్నాయి. లిఅశ్వారావుపేట నియోజకవర్గంలో 759 చెరువులకు గాను 271 చెరువులు 0--25 శాతం, 273 చెరువులు 25--50 శాతం, 76 చెరువులు 50--75 శాతం, 66 చెరువులు 75--100 శాతం నీటితో నిండగా, 23 చెరువులు పూర్తి స్థాయిలో నిండి మిగులు నీటితో ఉన్నాయి. ఇల్లందు నియోజకవర్గంలో 241 చెరువులకు గాను 132 చెరువులు 0--25 శాతం, 96 చెరువులు 25--50 శాతం, 7 చెరువులు 50--75 శాతం, ఒక చెరువు 75--100 శాతం నీటితో నిండగా, 5 చెరువులు పూర్తి స్థాయిలో నిండి మిగులు నీటితో ఉన్నాయి. పినపాక నియోజకవర్గంలో 802 చెరువులకు గాను 94 చెరువులు 0--25 శాతం, 315 చెరువులు 25--50 శాతం, 313 చెరువులు 50--75 శాతం, 79 చెరువులు 75--100 శాతం నీటితో నిండగా, ఒక చెరువు పూర్తి స్థాయిలో నిండి మిగులు నీటితో ఉంది. భద్రాచలం నియోజకవర్గంలో 349 చెరువులకు గాను 26 చెరువులు 0--25 శాతం, 150 చెరువులు 25--50 శాతం, 124 చెరువులు 50--75 శాతం, 49 చెరువులు 75--100 శాతం నీటితో నిండాయి. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిని పరిశీలిస్తే తాలిపేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 74.00 మీటర్లు కాగా, ప్రస్తుతం 73.68 మీటర్ల



నీటిమట్టంతో 669 ఎంసీఎఫ్టీ నీటి నిల్వ ఉంది. ప్రాజెక్టు ఆయకట్టు 24,700 ఎకరాలు కాగా స్పిల్‌వే ద్వారా నీరు బయటకు వెళ్తోంది. పెద్దవాగు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 81.235 మీటర్లు కాగా, ప్రస్తుతం 75.235 మీటర్ల వద్ద 90.427 ఎంసీఎఫ్టీ నీటి నిల్వ ఉంది. దీని ఆయకట్టు 2,360 ఎకరాలు. కిన్నెరసాని ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 124.08 మీటర్లు కాగా, ప్రస్తుతం 122.46 మీటర్ల నీటిమట్టంతో 6,950 ఎంసీఎఫ్టీ నీటి నిల్వ ఉంది. దీని ఆయకట్టు 10,000 ఎకరాలు. జిల్లాలో 455.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 561.4 మి.మీ.తో పోలిస్తే 18.8 శాతం లోటు నమోదైంది. జూన్‌లో 4.3 శాతం, జూలైలో 31.8 శాతం లోటు నమోదవగా, ఆగస్టులో ఇప్పటివరకు సాధారణం కంటే 1.2 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా జిల్లాలో పంటల సాగు ప్రణాళికను అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. సీజనల్ యాక్షన్ ప్లాన్‌లోని 4,86,048 ఎకరాల లక్ష్యానికి గాను 4,21,367 ఎకరాల్లో సాగు పూర్తై 86.69 శాతం సాధన నమోదైంది. ఇందులో పత్తి లక్ష్యం 2,19,000 ఎకరాలు కాగా 2,19,000 ఎకరాల్లో సాగై 100 శాతం సాధించింది. వరి లక్ష్యం 31,500 ఎకరాలు కాగా 70,652 ఎకరాల్లో సాగై 224.29 శాతం నమోదైంది. మొక్కజొన్న లక్ష్యం 1,08,500 ఎకరాలు కాగా 75,775 ఎకరాల్లో 69.84 శాతం, పెసర లక్ష్యం 12,500 ఎకరాలు కాగా 6,620 ఎకరాల్లో 52.96 శాతం, కంది లక్ష్యం 22,530 ఎకరాలు కాగా 2,916.23 ఎకరాల్లో 12.94 శాతం, మినుము లక్ష్యం 12,100 ఎకరాలు కాగా 324 ఎకరాల్లో 2.68 శాతం సాగైంది. జొన్న 2,000 ఎకరాల లక్ష్యానికి ఇప్పటివరకు సాగు నమోదు కాలేదు. ఆయిల్‌పామ్ లక్ష్యం 14,500 ఎకరాలు కాగా 3,516 ఎకరాల్లో 24.25 శాతం, సూర్యకాంతి లక్ష్యం 200 ఎకరాలు కాగా ఇప్పటివరకు సాగు లేదు. కూరగాయల లక్ష్యం 3,000 ఎకరాలు కాగా 680 ఎకరాల్లో 22.67 శాతం, ఇతర పంటల లక్ష్యం 60,218 ఎకరాలు కాగా 41,884 ఎకరాల్లో 69.55 శాతం సాగు నమోదైంది. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా జిల్లాలో పంటల సాగు విధానంలో అవసరమైన మార్పులు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి సాగు విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గిస్తూ, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెసర, మినుము, కంది, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వరి సాగును తగ్గించి తక్కువ నీటి వినియోగం అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయలు, పెసర, మినుము, కంది వంటి పంటలను ప్రాంతానుసారం సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, తక్కువ నీటి వినియోగం, పంటల వైవిధ్యీకరణ, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునే విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రాధాన్యతను వివరించి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు.




చెరువులు,బోర్‌వెల్స్‌పై అధికంగా ఆధారపడి వరి సాగు చేయడాన్ని నిరుత్సాహపరుస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైజ్డ్ బెడ్ విధానం, నీటి సంరక్షణ, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, నేలలో తేమను సంరక్షించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 1,38,198 ఎకరాలను ప్రత్యామ్నాయ పంటల పరిధిలోకి తీసుకురావాలని ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. అన్ని క్లస్టర్లలో పెసర, మినుము, కంది వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తూ సబ్సిడీ విత్తనాలను రైతులకు అందిస్తున్నట్లు వివరించారు. సాగునీటి ఆధారిత మొక్కజొన్న, పత్తి, వరి ప్రాంతాల్లో పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఆయిల్‌పామ్ సాగును కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చెరువులు, ప్రాజెక్టుల నీటి నిల్వలు, వర్షపాతం, తాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచి పంట నష్టాల ప్రమాదాన్ని తగ్గించాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత, సాగునీటి వినియోగంలో సమర్థత, పంటల వైవిధ్యీకరణతో రైతుల ఆదాయ పరిరక్షణ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, సిపిఓ సునీత, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్, నీటిపారుదల శాఖ ఈ ఈ లు,డీఈలు వ్యవసాయ శాఖ ఏడీలు,ఏవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రసాద్ ని కలిసిన ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్

### ఆదిలాబాద్ నియోజకవ ర్గంలోని సుమారు 60 ఆల యాల అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు మంజూరు చే యాలి

### చారిత్రక ఆలయాల పరిరక్ష ణకు ప్రత్యేక నిధులు కేటా యించాలి

### ఆదిలాబాద్‌లో శ్రీనివాస క ళ్యాణం నిర్వహించా లని టీటీడీకి అభ్యర్థన

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 8, (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ తిరుమలలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రసాద్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, ఆదిలాబాద్ నియోజక వ ర్గంలోని ఆలయాల అభివృ ద్ధి, చారిత్రక దేవాలయాల పరిరక్ష ణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించా రు. ఈ సందర్భంగాఎమ్మెల్యే





పాయల్ శంకర్ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని సుమా రు 60 ఆలయాల అభివృద్ధి కోసం దాదాపు రూ.14 కోట్ల నిధులను టీటీడీ ద్వారా మంజూరు చేయాలని కోరా రు. గ్రామీణ ప్రాంతాల్లోని అ నేక పురాతన ఆలయాలు సరైన అభివృద్ధి, మౌలిక వ సతుల కోసం ఎదురుచూ స్తున్నాయని, వాటి అభివృ ద్ధి ద్వారా ఆధ్యాత్మికతతో పాటు స్థానిక వారసత్వాన్ని కాపాడుకోవ చ్చని తెలిపా రు.అదేవిధంగా ప్రత్యేక చా రిత్రక, వారసత్వ ప్రాధాన్య త కలిగిన ఆలయాల పరిర క్షణకు ప్రత్యేక గ్రాంట్లు మం జూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా సదల్ పూర్, బేలా మండలంలోని బైరమదేవ్ ఆలయానికిరూ. 2 కోట్లు,కోటిలింగాల ఆల యానికి రూ.2 కోట్లు బంగారిగూడలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి రూ.2 కోట్లు, సాంగిడి, బేలా శివాలయాని కి రూ – 2 కోట్ల చొప్పున ప్ర త్యేక నిధులు కేటాయించి, ఆలయాల పునరుద్ధరణ, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబా ద్‌లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహిం చాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. దీనివల్ల ఆది లాబాద్ ప్రజలకు శ్రీవారి వై భవాన్ని ప్రత్యక్షంగా అనుభ వించే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే చేసి న అభ్యర్థనలను టీటీడీ బో ర్డు సభ్యులు భాను ప్రసాద్ సానుకూలంగా విన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పా యల్ శంకర్ ని టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రసాద్ శా లువాతో సత్కరించి, ఘనం గా సన్మానించారు. ఆదిలా బాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి, చారిత్రక దేవాలయాల పరిరక్ష ణకు అవసరమైన నిధులు సాధించేందుకు ప్రభుత్వం టీటీడీతో నిరంతరం సమ న్వయం చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

## 2028 నాటికి ఎయిర్ ట్యాక్సీలు

మొదటిపేజీ తరువాయి..

టేక్–ఆఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి రద్దీగా ఉండే మహానగరాలకు కొత్త రవాణా మార్గాన్ని అందించగలవని అన్నారు. బెంగళూరులోనే కాకుండా, ముంబై, ఢిల్లీలలో కూడా వీటికి చాలా అవసరం ఉందని ఆయన చెప్పారు. 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్–ఆఫ్ అండ్ ల్యాండింగ్ సాంకేతికత ద్వారా బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్య భారీగా తగ్గుతుందని మంత్రి తెలిపారు. గంటన్నర నుంచి రెండు గంటలు పట్టే ప్రయాణ సమయం కేవలం 20 నుంచి 30 నిమిషాలకు తగ్గుతుందని స్పష్టం చేశారు. 'సర్లా ఏవియేషన్' కంపెనీకి డిజైన్ ఆర్గనైజేషన్ అప్రూవల్‌ను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మంజూరు చేసిందని, నిబంధనలు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వచ్చే ఏడాది పూర్తిస్థాయి టెస్టింగ్ ఫేజ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎయిర్ ట్యాక్సీ ప్రత్యేకతలు ముఖ్యంగా ఇది పైలట్‌తో పాటు ఆరుగురు ప్రయాణికులను తీసుకెళ్లగలదు. ఇందులో మొత్తం 7 ఎలక్ట్రిక్ మోటార్లు ఉంటాయి (6 టేకాఫ్ కోసం, 1 ముందుకు వెళ్లేందుకు) ఇది ప్యూర్ ఎలక్ట్రిక్ ఆధారిత విమానం అయినప్పటికీ, అవసరమైతే గాల్లోనే బ్యాటరీ ఛార్జ్ చేసుకునేలా టర్బో–జెనరేటర్ అమర్చే వెసులుబాటు కూడా దీని డిజైన్‌లో ఉంది. స్వదేశీ తయారీ కావడంతో తక్కువ ధర: విమానయాన పరికరాలు (అవియోనిక్స్) మినహా మిగిలిన విడిభాగాలన్నీ భారత్‌లోనే తయారు కానున్నందున ప్రయాణ ధరలు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. నిఖిల్ కామత్ (జెరోధా), బిన్నీ బన్సాల్ (ఫ్లిప్‌కార్ట్) వంటి దిగ్గజాల మద్దతు ఉన్న ఈ స్టార్టప్‌తో ఇప్పటికే బెంగళూరు ఎయిర్‌పోర్ట్ శంషాబాద్/లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం, మణిపాల్ హాస్పిటల్స్ ఎయిర్ అంబులెన్స్ సేవల కోసం ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే నగర ప్రయాణాలే కాకుండా ఎయిర్ అంబులెన్స్, అత్యవసర వైద్య రవాణా, కార్గో సేవల రంగంలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించడమే కాక విదేశాలకు కూడా విమానాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుందని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## నేడు, రేపు హైదరాబాద్ బోనాలు

మొదటిపేజీ తరువాయి..

10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్స్ ÷÷–లఓల్ల÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు.

# ఆదివాసి దినోత్సవం సార్ధకమైనదేనా?

ప్రపంచ చరిత్ర ఆదివాసీలది! ప్రపంచ సంపద ఆదివాసీలది! ప్రపంచ అలవాట్లు ఆదివాసీలవి! ప్రపంచ ప్రకృతి ఆదివాసీలది! కానీ స్వయం నిర్ణయ అధికారం తుందని రాజ్యాలు వీరి రక్షణ తుడిచిపెడుతున్నాయని వీరి రక్షణకు రాజ్యాలు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటువంటి క్రమంలో ఆదివాసుల సాంప్రదాయాలు, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రగతి సాధించడానికి కృషి చేయాలని ప్రకటించింది. కానీ భారతదేశంలో దాదాపు 730 గిరిజన తెగలలో తమిళనాడులో కోటా తెగ ఇలా 19 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ తెగల పరిస్థితి దుర్భరం అస్తిత్వపు అంచుల్లో కొట్టుమిట్టాడుతున్న ఈ తెగలు కాలక్రమేనా కరిగిపోతున్నాయి.

మరి ఐక్యరాజ్యసమితి సాక్షిగా దేశవ్యాప్తంగా జరుగుతున్నది ఏమిటి? సులకు అమూల్యమైన శక్తివంతమైన రక్షణ కవచాల లాంటి 1917, 1919, 1935 భారత ఆదివాసి చట్టాలు, పెసా చట్టం 1996, అటవీ హక్కుల చట్టం 2006,1/70చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ 1989, ఆదివాసీల నిధులు ఆదివాసులకే అని వేసిన ట్రైబల్ సబ్ ప్లాన్, విద్యా





మాత్రం ఆదివాసీలది కాదు?

ప్రపంచ వ్యాప్తంగా సమాజంలో మందు తరం ఎవరంటే ఆదివాసీలు, మూలవాసీలు, వనవాసీలుగా చెప్పుకోవచ్చు. సహజ న్యాయం ప్రకారం వారు అభివృద్ధిలో అందరికీ అందనంత ముందంజలో ఉండాలి కానీ కొందరు కానరాని, మరికొందరు కనుమరుగయ్యే దశలో కొట్టుమిట్టాడుతున్నారు అంతర్జాతీయ స్థాయిలో ఆదివాసి సమూహాలపై పనిచేసే సంస్థ ది ఇంటర్నేషనల్ వర్కింగ్ గ్రూప్ ఆన్ ఇండిజీనియస్ కమ్యూనిటీ తన నివేదికలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 58 దేశాల్లో ఈ సమూహాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తన నివేదికలో ప్రచురించి ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలో చూసినా సామ్రాజవాద విధ్వంసకర అభివృద్ధికి ఆదివాసులే విధ్వంసకులు ప్రపంచవ్యాప్తంగా ఇంచుమించు ఈ జాతులన్నీ ఒకే స్థాయిలో వీరి హక్కుల హరన జరుగుకంటూ ఒక గుర్తింపు వేదిక అనేది ముందు తరాలకు అవసరం అని భావించి ఐక్యరాజ్య సమితి ఒక దృఢ నిశ్చయంతో మొదలుపెట్టిన కార్యక్రమం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఏర్పడడానికి కారణమైంది ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల రక్షణ కోసం మొదటిసారిగా 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమూహాన్ని సుమారు 170 దేశాలతో ఐక్యరాజ్యసమితి నిర్వహించింది దశబ్దం పాటు ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలపై సమగ్రంగా అధ్యయనం చేసిన ఐక్యరాజ్య సమితి ఆదివాసీల సమస్యలు ఏ దేశంలో చూసినా ఒకే విధంగా ఉందని గుర్తించింది ప్రతి ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా జరపాలని తీర్మానించింది.

అన్ని దేశాల పరస్పర సహకారంతో మానవ హక్కులు, చట్టాలు, పర్యావరణం, విద్య, ఆరోగ్యం, సంస్కృతి 10.45 కోట్ల జనాభాలో 8.6% ముమ్మాటికి అత్యంత దారుణంగా వెనుకబడి ఏ కోశానా అభివృద్ధికి నోచుకోలేని దేశంలోనే 92 శాతం ఆదిమ తెగలు నేటికీ అటవీ పల సాయంపై ఆధారపడి జీవిస్తున్నారు కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ లెక్కల ప్రకారం ప్రతి 1000 మందికి 34.2 శాతం ఆదివాసీలు శిశు మరణాల పాలవుతున్నారు 26.6% ఆదివాసీలు ఐదు సంవత్సరాల లోపే మరణిస్తున్నారు 5.35 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని తెలిపింది. దేబార్ కమిషన్ 1961 షెడ్యూల్ తెగల్లో అత్యంత వెనుకబడిన జాతులను గుర్తించింది తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో చెంచులు,తోటి మరికొన్ని కేరళలో చోళ నాయకన్, అండమాన్ నికోబార్ ఐలాండ్స్ గ్రేట్ అండమానీస్, జరావ, ఒంగే, సెంతినిలు, సోంపెన్ తెగలు చత్తీస్గడ్ లో పైగా తెగలు రాజస్థాన్ వారు రూపొందించిన విధివిధానాలు పక్కదారి పట్టి వారి మనుగడని ప్రమాదంలోకి నెట్టివేయబడ్డాయి ఐక్యరాజ్యసమితి తీర్మానంలో స్వయం పాలన ఏర్పాటు ఏమైంది? బ్రిటిష్ సామ్రాజ్యవాద విధానంపై విల్లు ఎక్కుపెట్టిన బిర్సా ముండా, కాను సిద్ధు, కుంరం భీం, సంతాల్ తిరుగుబాటు, బిల్లుల తిరుగుబాటు రాంజీ గోండు చరిత్ర నాడు రాజ్యాంగంలో 5 6వ షెడ్యూలు ఏర్పడడానికి కారణమైతే గిరిజనుల స్వయం ప్రతిపత్తికి సంబంధించి రాజ్యాంగ నిబంధన జరుగుతుందా? తమ ప్రాంతాలు సాంప్రదాయాలు సహజ వనరులు మరియు అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తమ గ్రామ సభలు లేదా స్వయంపాలన సంస్థల ద్వారా స్వయంగా తీసుకునే హక్కు కలిగి ఉన్నారా? ఆదివాసీలకు ఐక్యరాజ్యసమితి కల్పించిన ఆదివాసి హక్కులు అమలు అవుతున్నాయా? భారతదేశంలో ఆదివాఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు, కేంద్ర రాష్ట్ర నిధులు, నియామకాలు, ఆది కర్మయోగి అభియాన్ ఎన్ని ఉన్నప్పటికీ ఫలితాలు మాత్రం శూన్యం!

ప్రపంచవ్యాప్తంగా ఆదివాసి దినోత్సవాల్లో ఎన్నో వాగ్దానాలు పలికిన నాయకులు హామీలకు దిక్కే లేదు ఆదివాసీల తలరాతలు మారేది ఎన్నడో? ఇటువంటి సమయంలో ఐక్యరాజ్యసమితి 1994 నుండి 2014 వరకు ఆదివాసీల రక్షణ కోసం ప్రకటించిన విధి విధానాలు ఏమైనట్లు? నిజానికి ఆదివాసి దినోత్సవం సార్ధకమైనదేనా? అనేది నేడు ప్రపంచవ్యాప్తంగా మేధావులు ఆలోచించవలసిన అవసరం ఉన్నది.


రచయిత:పెనుక ప్రభాకర్,
ఆదివాసి రచయితల వేదిక
తెలంగాణ,
సెల్ 9494283038.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1,60 లక్షల చెక్కు అందజేత

### –ప్రతి కుటుంబానికి ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా పథకం ఒక వరం

### –తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి): ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని సంఘం మాధవరెడ్డి తెలిపారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు నెలకు రూ.10 నుంచి రూ.100 వరకు భరోసా మొత్తాన్ని చెల్లిస్తారని ఆయన వివరించారు. ప్రమాదం, గుండెపోటు లేదా ఇతర కారణాలతో సభ్యుడు మృతి





రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'కుటుంబ భరోసా' పథకం ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ కుటుంబానికి అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి ఫోటో, వీడియో గ్రాఫర్ ఈ పథకంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. మక్తల్ పట్టణంలోని ఏఎంఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన కుటుంబ భరోసా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాధవరెడ్డి రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన మక్తల్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ కాడ్గి వెంకటేష్ కుటుంబానికి కుటుంబ భరోసా పథకం కింద రూ.1.60 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఇది రాష్ట్రంలో 187వ కుటుంబ భరోసా సహాయమని చెందినప్పుడు రాష్ట్రంలోని ఫోటోగ్రాఫర్లంతా కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 187 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఇకపై ఫోటో, వీడియో గ్రాఫర్లతో పాటు వారి భార్యలకు కూడా కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపజేస్తున్నామని మాధవరెడ్డి వెల్లడించారు. ప్రతి సభ్యుడు తన భార్యను కూడా ఈ పథకంలో చేర్పించాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఫోటోగ్రాఫర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాధవరెడ్డి అన్నారు. ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలని, మండల, జిల్లా కేంద్రాల్లో ఫోటో భవనాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ కుటుంబ భరోసా పథకంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ నాగరాజు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్ గౌడ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీలు చంద్రశేఖర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ రమేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, గద్వాల జిల్లా అధ్యక్షుడు శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రహమత్, శిరీష్ కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజు, మండల కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ కె.పాపిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు.





హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

## అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్



మొదటిపేజీ తరువాయి..

అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967